https://prajakalam.com

RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

15 ANNIVERSARY

బుధవారం | 26-02- 2025 సంపుటి: 15 , సంచిక: 328 నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆


Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com


# 96 గంటలు గడిచినా..

## అంతుచిక్కని సిబ్బంది ఆచూకీ



**టన్నెల్‌లో పేరుకుపోయిన బురద.. ఉబికివస్తున్న ఊట**

**13.6 కి.మీ నుంచి 13.850 కి.మీ మధ్య మట్టి దిబ్బలే**

**వాటిని తొలగిస్తే మరో 50 మీటర్ల మేర టన్నెల్ కూలే ప్రమాదం..**

**సెగ్మెంట్ బ్లాకులకు పగళ్లు**

**క్రాక్స్‌ను గుర్తించి, హెచ్చరించిన ర్యాట్ హెూల్ మైనర్స్**

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (ప్రజాకలం ప్రతినిధి): శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) సొరంగం ప్రమాదం సంభవించి నిమిషాలు.. గంటలు.. రోజులు గడిచిపోతున్నాయి. లోపల చిక్కుకున్న ఆ ఎనిమిది మంది సిబ్బంది జాడ మాత్రం తెలియరావడం లేదు. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నా.. కూలిన మట్టిదిబ్బలు, పేరుకుపోయిన బురదకు తోడు భారీగా ఉబికి వస్తున్న నీటితో తీవ్ర ఆటంకాలు ఏర్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. గంటలు గడుస్తున్నకొద్దీ ఆశలు సన్నగిల్లుతున్నాయి. ప్రమాదం జరిగి.. సిబ్బంది లోపల చిక్కుకుపోయి మూడు రోజులు గడిచిపోయాయి. సహాయక చర్యలు ఫలిస్తాయని గానీ, చిక్కుకుపోయిన వారిని ప్రాణాలతో బయటకు తీసుకొచ్చే పరిస్థితులు ఉన్నాయని గానీ సహాయక బృందాలే గట్టిగా చెప్పలేని పరిస్థితి నెలకొంది. అందునా.. సిబ్బంది చిక్కుకుపోయిన చోట 40 మీటర్ల పరిధిలో మట్టిదిబ్బలు కూలే పరిస్థితులు ఏర్పడటం.. లోపల పేరుకుపోయిన మట్టిదిబ్బలను తొలగిస్తే మరో 50 మీటర్ల మేర టన్నెల్ కూలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తుండటం మరింత కలవరపాటుకు గురిచేస్తోంది. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట శివారులో ఉన్న ఈ ప్రాజెక్టులో శనివారం ఉదయం సొరంగం పైకప్పు కూలిన ఘటనలో పనుల్లో ఉన్న ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు కలిపి మొత్తం ఎనిమిది టన్నెల్ లోపల గల్లంతయ్యారు.

తరువాయి 2వ పేజీలో...

## తెలంగాణను ట్రిలియన్ డాలర్ల

# ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం



హైదరాబాద్, ఫిబ్రవరి 25 (ప్రజాకలం ప్రతినిధి): "ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్), రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) మధ్య ఫార్మా క్లస్టర్స్ అభివృద్ధి చేస్తున్నాం. వాటి ద్వారా 5 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యం" అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోనే తొలిసారిగా.. త్వరలో తెలంగాణలో 'లైఫ్ సైన్సెస్ పాలసీ'ని తీసుకురానున్నట్టు ఆయన ప్రకటించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు మరింత సులభతరమైన విధానం రూపకల్పన, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తామని మంగళవారం ఇక్కడ ప్రారంభమైన 'బయో ఏషియా 2025' సదస్సులో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ సదస్సు మంగళవారం నగరంలోని హెచ్ఐసీసీలో ప్రారంభమైంది. సీఎం రేవంత్ ఈ సదస్సును ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాలకుచెందిన ప్రముఖ అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. బయో ఏషియా సదస్సు హైదరాబాద్‌ను ప్రపంచ లైఫ్‌సైన్సెస్ రాజధానిగా మార్చిందని పేర్కొన్నారు. ఫార్మా, ఐటీ, డిజిటల్ హెల్త్ రంగాల్లో గడిచిన 25 ఏళ్లుగా హైదరాబాద్‌ను ఒక పవర్ హౌజ్‌గా నిలబెట్టిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలెన్నో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయని గుర్తుచేశారు.

తరువాయి 2వ పేజీలో...

- **ఫార్మా, ఐటీ, డిజిటల్‌హెల్త్‌లో పవర్‌హౌస్‌గా హైదరాబాద్**
- **బయో ఏషియా-2025 ప్రారంభోత్సవంలో సీఎం**
- **11ఫార్మా సంస్థలతో రూ.5400 కోట్ల ఒప్పందాలు**
- **క్వీన్స్‌లాండ్ ప్రతినిధులతో రేవంత్, దుద్దిళ్ల భేటీ**

**బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలు మానాలి**

**8 మందిని కాపాడేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నాం**

**కాళేశ్వరం, శ్రీశైలంలో ప్రమాదాలపై మేం ఏమీ అన్లేదు**

**కట్టిన మూడేళ్లలోనే కాళేశ్వరం కూలిపోతేనే విమర్శలు చేశాం**

**ఎస్ఎల్బీసీ ద్వారా ఎలాంటి ఖర్చు లేకుండా 30 టీఎంసీలు**

## ఇది ఎదురుదెబ్బ మాత్రమే..

# ప్రాజెక్టు పూర్తిచేస్తాం



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25 : ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిజాయితీగా ప్రయత్నిస్తోందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణాల్లో, టన్నెల్ తవ్వకాల్లో ప్రమాదాలు, విపత్తులు సంభవించడం సాధారణమేనని చెబుతూ.. ఈ ఘటనను ఆసరాగా చేసుకొని బీఆర్ఎస్ నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం టన్నెల్‌లో ఏడుగురు చనిపోయినప్పుడు, కరోనా సమయంలో శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్కేంద్రంలో తొమ్మిది మంది చనిపోయినప్పుడు తాము బీఆర్ఎస్ తరహాలో దిగజారుడు రాజకీయాలు చేయలేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాక మూడేళ్లలో కూలిపోవడంతోనే తాము విమర్శలు చేశామని తెలిపారు. టన్నెల్ ప్రాంతంలో కొనసాగుతున్న సహాయక చర్యలను పరిశీలించడానికి డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లితో కలిసి వచ్చిన ఆయన సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. 2005లో ఈ ప్రాజెక్టు ప్రారంభమైందని, నల్లగొండ జిల్లాకు సాగునీరు వస్తుందనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం పనులు పూర్తిచేయలేదని విమర్శించారు. ఎలాంటి ఖర్చు లేకుండా శ్రీశైలం నుంచి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీలను వెనుకబడిన ప్రాంతాల్లోని 3లక్షల ఎకరాలను పారించుకొని సస్యశ్యామలం చేయొచ్చునన్నారు. మొదట్నుంచీ ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుందని, ప్రస్తుతం జరిగిన ప్రమాదం ఎదురుదెబ్బ మాత్రమేనని.. ప్రాజెక్టును పక్కాగా పూర్తిచేసి వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. టన్నెల్ వద్ద గత నాలుగు రోజులుగా పది ఏజెన్సీలు పనిచేస్తున్నాయని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆర్మీ, నేవీ మార్కోస్ కమాండోస్, ర్యాట్ హెూల్ మైనర్స్, నేషనల్ హైవే డిజాస్టర్ కార్పొరేషన్, హైడ్రా, ఇతర ప్రైవేటు కంపెనీలు ఇందులో భాగస్వాములుగా ఉన్నాయని వివరించారు. దేశంలో జరిగిన టన్నెల్ ప్రమాదాలతో పోలిస్తే ఇది పూర్తిగా భిన్నమని, ఉత్తరాఖండ్ టన్నెల్‌కు రెండువైపులా ఎగ్జిట్ ఉన్నదన్నారు. ఈ టన్నెల్‌లో ఎగ్జిట్ లేదని అదే సహాయక చర్యలను సంక్లిష్టం చేస్తోందన్నారు. సైడ్ నుంచి, పై నుంచి ఆ ప్రాంతానికి వెళ్లే ప్రణాళికలను కూడా పరిశీలిస్తున్నామని వివరించారు.

## నేడు ప్రధాని మోదీతో

# సీఎం రేవంత్ భేటీ



**ఆర్ఆర్ఆర్, మెట్రోలకు ఆర్థికసాయం ఎజెండా - పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల మీద కూడా..**

**రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్ - పెంచుతూ రాజ్యాంగ సవరణ కోరే అవకాశం**

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (ప్రజాకలం ప్రతినిధి): సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ప్రధాని మోదీని కలవనున్నారు. ఈ మేరకు ఆయన అపాయింట్‌మెంట్ ఖరారు కావడంతో మంగళవారం సాయంత్రమే సీఎం ఢిల్లీకి బయలుదేరి వెళ్లిపోయారు. వాస్తవానికి రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఆర్థిక సాయాన్ని కోరేందుకు ప్రధాని సమయాన్ని సీఎం కార్యాలయం గతంలోనే కోరింది. దీనికితోడు ఆదివారం ఎస్సెల్బీసీ సొరంగం ప్రమాదం గురించి ప్రధాని మోదీ రేవంత్‌రెడ్డికి ఫోన్ చేసినపుడు టన్నెల్ నిర్మాణం దశాబ్దాలుగా కొనసాగుతున్న విషయం చర్చకు వచ్చింది. ఈ నేపథ్యంలో పెండింగ్ ప్రాజెక్టుల గురించి వివరించేందుకు అపాయింట్‌మెంట్ కావాలని రేవంత్‌రెడ్డి ప్రధానిని అడిగారు. ప్రధాని హామీ మేరకు అపాయింట్‌మెంట్ బుధవారం ఖరారు కావడంతో రేవంత్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అయితే ప్రధానిని సీఎం ఒక్కరే కలుస్తారా? లేక బుధవారం ఉదయం కల్లా ఒకరిద్దరు మంత్రులూ ఢిల్లీకి వెళ్లి ఆయనతో పాటుగా ఉంటారా? అన్నది స్పష్టత రాలేదు. ప్రధానంగా రీజనల్ రింగ్‌రోడ్డు, మెట్రో విస్తరణ ప్రాజెక్టులకు కేంద్ర సాయంపైన ప్రధానితో సీఎం రేవంత్ చర్చించనున్నట్లు చెబుతున్నారు. వీటితో పాటుగా వివిధ ప్రాజెక్టులకు పెండింగ్ నిధులూ విడుదల చేయాలని కోరనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. స్థానిక సంస్థలతో పాటుగా, విద్యా ఉద్యోగాల్లోనూ బీసీలకు రిజర్వేషన్లు పెంచాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రిజర్వేషన్లను పెంచుకునేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించి, 9వ షెడ్యూల్‌లో ఈ మేరకు మార్పులు చేయాలనీ ప్రధానిని ముఖ్యమంత్రి కోరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్లు విడుదలైన నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం పెద్దలనూ కలిసి చర్చించేందుకు ఆస్కారం ఉన్నట్లు చెబుతున్నారు. రెండో విడత కులగణన సర్వే ఈ నెల 28తో పూర్తి కానున్న నేపథ్యంలో తాజా వివరాలనూ క్రోడీకరించి నివేదికను అసెంబ్లీకి ప్రభుత్వం సమర్పించనుంది. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా నిపుణులతో చర్చించే అవకాశం ఉందంటున్నారు. సీఎం బుధవారం సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.

**2న వనపర్తికి సీఎం..** వనపర్తిలో మార్చి 2న జరిగే స్కిల్ డెవలప్‌మెంట్ మేళాలోను, బహిరంగ సభలోను సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నట్లు పార్టీ ఎంపీ మల్లు రవి తెలిపారు. సీఎం రేవంత్‌ని మంగళవారంఆయన నివాసంలో కలిసిన మల్లు రవి, ఎమ్మెల్యే మెఘారెడ్డి ఈ మేరకు ఆహ్వానపత్రం అందించారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో..

# సర్కారుకు 2 వేల కోట్ల నష్టం



**ఉత్పత్తి, అమ్మకాల లెక్కలే లేవు: కాగ్**

**అసెంబ్లీలో నివేదిక.. ఆప్ గందరగోళం**

**21 మంది ఆప్ ఎమ్మెల్యేల సస్పెన్షన్**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : లిక్కర్ స్కామ్‌తో ఢిల్లీ ప్రభుత్వానికి రూ. 2002.68 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) స్పష్టం చేసింది. ఢిల్లీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం సీఎం రేఖాగుప్తా కాగ్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లొసుగులకు సంబంధించి కాగ్ 20 అంశాలను లేవనెత్తగా.. వాటిల్లో ఒకటి మద్యం విధానం-2021తో నష్టాల చిట్టాపై అసెంబ్లీలో చర్చ జరుగుతుండగా.. ఆప్ ఎమ్మెల్యేలు తీవ్రంగా వ్యతిరేకించారు. వారు గందరగోళం సృష్టించడంతో స్పీకర్ విజేంద్రగుప్తా 21 మంది ఆప్ ఎమ్మెల్యేలు రెండ్రోజులపాటు సస్పెండ్ చేశారు.

**కాగ్ లేవనెత్తిన అంశాలు..**

మద్యం పాలసీ-2021లో అడుగడుగునా ప్రభుత్వానికి నష్టం వాటిల్లినట్లు కాగ్ స్పష్టం చేసింది. సరెండర్ చేసిన రిటైల్ లైసెన్స్‌ల స్థానంలో మళ్లీ టెండర్లను ఆహ్వానించలేదని, దీని వల్ల ప్రభుత్వానికి రూ. 890.15 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు స్పష్టం చేసింది.

తరువాయి 2వ పేజీలో...



## సీఎం రేవంత్‌కు కనీస

# అవగాహన లేదు

**ఫోన్ ట్యాపింగ్ నిందితులను ప్రధాని నరేంద్ర మోదీ విమానంలో తీసుకొస్తారని అనుకుంటున్నారా?**

**ముఖ్యమంత్రికి పాలన అనుభవం లేక నవ్వుల పాలు**

**ట్యాపింగ్ కేసును సీబీఐకి ఇవ్వండి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (ప్రజాకలం ప్రతినిధి): "ఫోన్ ట్యాపింగ్ నిందితులను ప్రధాని మోదీ ఏమైనా విమానంలో తీసుకువస్తారని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నారా..? విదేశాల నుంచి ఒక వ్యక్తిని తీసుకురావాలంటే ఏం చేయాలో ఒక ఐపీఎస్ అధికారినో, న్యాయవాదినో అడిగే చెబుతారు. ఎప్పుడో మూడు దశాబ్దాల కిందట జరిగిన ముంబై పేలుళ్ల కేసులో నిందితుడు అమెరికాలో తలదాచుకుంటే, అతడిని రప్పించడం కోసం ఎంతో పోరాటం చేస్తే, అక్కడి న్యాయస్థానం ఇటీవల అనుమతి ఇచ్చింది. ఇలాంటి నేపథ్యంలో ఏమీ తెలియకుండా నోటికొచ్చినట్లు మాట్లాడటం ఎంత వరకు సమంజసం..? రేవంత్‌కు పాలనా అనుభవం లేకపోవడం, ఆయన దుందుడుకు విధానాలతో తెలంగాణ నష్టపోతోంది. ఆయన వ్యాఖ్యలతో రాష్ట్రం నవ్వులపాలయ్యే పరిస్థితి ఏర్పడింది" అని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ట్యాపింగ్ కేసును సీబీఐకి ఇస్తే, దానిని తేల్చే బాధ్యత తమదే అని స్పష్టం చేశారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. రాహుల్ గాంధీ మెప్పు కోసమే సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ అసమర్థత, చేతగానితనాన్ని బీజేపీపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. మెట్రో ప్రాజెక్టు రెండో దశను తానెక్కడ అడ్డుకున్నానో రేవంత్ చెప్పాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. 'ఆ ప్రాజెక్టు డీపీఆర్ సిద్ధమైందా..? నిధులు ఎక్కడి నుంచి తెస్తున్నారో చెప్పారా..?' అని నిలదీశారు.

తరువాయి 2వ పేజీలో...

## తెలంగాణను ట్రిలియన్ డాలర్ల

# ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి...

బయో సైన్సెసలో పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్న దార్శకనితతో ప్రభుత్వం ముందు నుంచి పనిచేస్తోందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో రాష్ట్రంలో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో త్వరలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని నెలకొల్పనున్నట్టు ప్రకటించారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో భారతదేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని సీఎం గుర్తుచేశారు. "రాష్ట్రంలో అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోసలో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. వాటివల్ల విభిన్న రంగాలలో దాదాపు 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. అలాగే, కిందటి సంవత్సరం లైఫ్ సైన్సెస్ రంగంలో రూ. 40వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150 పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు వచ్చాయి" అని ఆయన వివరించారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోందని, అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయని తెలిపారు. "వచ్చే పదేళ్లలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే కాక.. చైనా ప్లస్ వన్ (అంతర్జాతీయ కంపెనీలు తమ ఉత్పత్తిని చైనాతోపాటు మరో చోట కూడా ప్రారంభించే దిశగా చేస్తున్న యోచన) ఆలోచనలకు సరైన ప్రత్యామ్నాయ కేంద్రంగా తెలంగాణను అభివృద్ధి చేస్తున్నాం." అని వివరించారు. కాగా.. ఈ సదస్సులో భాగంగా జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్-2025ను సింగపూర్‌కు చెందిన ప్రిసిషన్ హెల్త్ రిసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్యాట్రిక్ టాన్‌కు బహూకరించారు. అలాగే.. సదస్సు తొలిరోజునే 11 ఫార్మా కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 5400 కోట్ల విలువైన పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకుంది.

**2 లక్షల ఉద్యోగాలు: మంత్రి దుద్దిళ్ల**

ప్రభుత్వం త్వరలో ఏర్పాటుచేయనున్న లైఫ్ సైన్సెస్ వర్సిటీలో సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసే కోర్సులకు రూపకల్పన చేయబోతున్నట్టు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతి.. ప్రపంచపటంలో తెలంగాణను ప్రత్యేక స్థానానికి తీసుకెళ్లిందని ఆయన పేర్కొన్నారు. ఈ స్ఫూర్తితో తెలంగాణ బ్రాండ్‌ను మరింత విశ్వవ్యాప్తం చేస్తామన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణను నంబర్‌వన్‌గా మార్చడంలో జీనోమ్ వ్యాలీ పాత్ర కీలకమని కొనియాడారు. రాష్ట్రంలో ఉపాధి కల్పనలో లైఫ్ సైన్సెస్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని.. ప్రత్యక్షంగా 51 వేల మందికి, పరోక్షంగా 1.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తోందని వెల్లడించారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు అవసరమైన, నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.

**క్వీన్స్‌లాండ్ ప్రతినిధులతో భేటీ**

బయో ఏషియా సదస్సు ప్రారంభం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు.. ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్ రాష్ట్రానికి చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. తెలంగాణలో ఉన్న సానుకూల వాతావరణం, పెట్టుబడులకు కల్పించిన అనుకూల పరిస్థితుల గురించి సీఎం వారికి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులపై క్వీన్స్‌ల్యాండ్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

**పర్సనలైజ్డ్ మెడిసిన్ వినియోగం పెరగాలి**

**ఏకేటీ హెల్త్ ప్రధాన వైద్యాధికారి మిట్సుహిరో మరుమొటొ**

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రతి వ్యక్తికీ తన శరీర తర్వాన్ని బట్టి.. ఎదుర్కొంటున్న అనారోగ్యానికి తగిన పర్సనలైజ్‌డ్ మెడిసిన్‌పై దృష్టిపెట్టాల్సిన అవసరముందని ఏకేటీ హెల్త్ సంస్థ చీఫ్ మెడికల్ అధికారి మిట్సుహిరో మరుమొటొ అన్నారు. హెచ్ఐసీసీలో మంగళవారం ప్రారంభమైన బయో ఏషియా సదస్సులో పాల్గొన్న ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. "మనిషి చేతి వేళ్లు ఒకే తీరుగా ఉండని విధంగా.. ప్రతి ఒక్కరి శరీరతత్వం వేర్వేరుగా ఉంటుంది. ఒక ఔషధం ఒకరికి మంచి ఫలితాలు ఇస్తే, అదే మందు మరొకరికి అంత ప్రయోజనం ఇవ్వకపోవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పలుదేశాల్లో పర్సనలైజ్డ్ మెడిసిన్ వినియోగం పెరుగుతోందని.. ఇండియాలో ఇప్పుడిప్పుడే దీనిపై అవగాహన పెరుగుతోందని వివరించారు. టార్గెటెడ్ మెడికేషన్‌తో రోగి త్వరగా కోలుకుంటాడని, యాంటి బయాటిక్స్ వినియోగాన్ని తగ్గించవచ్చని మరుమొటో వివరించారు.

**నొప్పిలేని, మెరుగైన, చౌక వైద్యం.. ఏఐతో సాధ్యం**

**బయోఏషియా చర్చాగోష్ఠిలో నిపుణులు**

క్యాన్సర్ సహా పలు ప్రాణాంతక వ్యాధులకు చేసే చికిత్సలు, సర్జరీలు.. నొప్పితో కూడుకున్నవి. కొన్ని సందర్భాల్లో అసలు వ్యాధి నిర్ధారణలోనే కచ్చితత్వం కొరవడుతోంది. పలు దేశాల్లో వైద్యం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారింది. ఈ సమస్యలన్నిటికీ కృత్రిమ మేధ (ఏఐ) పరిష్కారం చూపిస్తోందని బయో ఏషియా సదస్సులో పాల్గొన్న నిపుణులు పేర్కొన్నారు. 'ఏఐతో వైద్య రంగంలో మార్పులు' అనే అంశంపై మంగళవారం నిర్వహించిన చర్చాగోష్ఠిలో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. 70 వ్యాధులకు సంబంధించి తాము ఏఐ సహాయంతో 5 కొత్త థెరపీలను అభివృద్ధి చేశామని.. వాటితో నొప్పిరహిత, మెరుగైన, చవకైన వైద్యం అందించవచ్చని మెడ్‌ట్రానిక్స్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ డాక్టర్ కెన్ వాషింగ్టన్ తెలిపారు. ఏఐ టెక్నాలజీ వైద్యులకు ప్రత్యామ్నాయం కాకపోయినా.. ఏఐతో వైద్యులు కచ్చితత్వంతో కూడిన వైద్యం అందించే అవకాశం ఏర్పడిందని ఏఐజి ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. అయితే, రోగుల డేటా ఆన్‌లైన్లో అందుబాటులో ఉండడంవల్ల సైబర్ దాడుల ప్రమాదం కూడా పెరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇక.. ఏఐ, బిగ్‌డేటాతో భారత వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని యూకేలోని ఇమేజ్ అనాలిసిస్ గ్రూప్ ప్రెసిడెంట్ డాక్టర్ ఓల్గా కుబసోవా అన్నారు.




## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో..

# సర్కారుకు 2 వేల కోట్ల నష్టం

మొదటి పేజీ తరువాయి...

జోనల్ లైసెన్సుల మినహాయింపు వల్ల మరో రూ. 941.53 కోట్లు, సెక్యూరిటీ డిపాజిట్లను సరిగా వసూలు చేయకపోవడం వల్ల రూ. 27 కోట్లు, కొవిడ్ లాక్‌డౌన్ల పేరుతో అడ్డగోలు మినహాయింపులతో ఇంకో రూ. 144 కోట్లు.. ఇలా మొత్తం 2002.68 కోట్ల మేర ప్రభుత్వం నష్టపోయినట్లు కాగ్ నివేదిక వెల్లడించింది. "కొత్త మద్యం పాలసీ రూపకల్పనకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సిఫారసులను అప్పటి ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా విస్మరించారు" అని కాగ్ వివరించింది.

**సగం నాటు మద్యమే**

2021 మద్యం పాలసీ తర్వాత ఢిల్లీలో విక్రయించిన మద్యంలో సగం నాటు సరుకేనని కాగ్ తేల్చింది. "అనేక మంది హోల్‌సేల్ మద్యం వ్యాపారులు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) నిబంధనలకు అనుగుణంగా నాణ్యత పరీక్షలను నిర్వహించలేదు. ఎక్సైజ్ ఇంటెలిజెన్స్ సీజ్ చేసిన మద్యంలో సగం నాటు సరుకే ఉంది. అసలు ఎంత ఉత్పత్తి చేశారు? ఎంత మేర విక్రయాలు జరిగాయి? అనే దానికి లెక్కలే లేవు. మద్యం విధానం సాంతం లోపాలమయం" అని కాగ్ నివేదిక వివరించింది. సర్కారు అజమాయిషీలోని హోల్‌సేల్ సంస్థలకు కాకుండా.. ప్రైవేటు కంపెనీలకు పెద్ద ఎత్తున హోల్‌సేల్ లైసెన్సులు ఇచ్చారని, ఎక్సైజ్ సుంకం స్థానంలో భారీ ఎత్తున లైసెన్స్ ఫీజు వసూలు చేశారని ఎత్తిచూపింది. "నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి రెండు దుకాణాలను మాత్రమే కేటాయించాలి. అయితే.. 2021 పాలసీలో 54 రిటైల్ దుకాణాలను కేటాయించారు. ఈ విషయంలో లెఫ్టినెంట్ గవర్నర్ నుంచి లేదా క్యాబినెట్ నుంచి అనుమతులు తీసుకోలేదు. అడ్డగోలుగా రాయితీలు, సడలింపులు ఇచ్చారు. దేశీయ, విదేశీ మద్యం సరఫరాకు హోల్‌సేల్ లైసెన్సులు లేని 14 బడా వ్యాపార సంస్థలకు కేటాయింపులు చేశారు. ఢిల్లీని 32 జోన్లుగా విభజించి, 22 సంస్థలకు రిటైల్ దుకాణాలను కేటాయించార"ని కాగ్ స్పష్టం చేసింది.

**అంతా కుమ్మక్కయ్యారు**

హోల్‌సేల్ లైసెన్సు పొందిన వారు, జోనల్ లైసెన్సులు పొందిన వారు కుమ్మక్కయ్యారని కాగ్ తేల్చింది. హోల్‌సేల్ లైసెన్సులు పొందిన ఇండో స్పిరిట్ సంస్థకు కావోగలి రెస్టారెంట్లు అనుబంధ సంస్థలని, మహాదేవ్ లిక్కర్ అనే హోల్‌సేల్ సంస్థకు భగవతీ ట్రాన్స్‌ఫార్మర్ కార్పొరేషన్ అనే సంస?కు సంబంధాలున్నాయని తెలిపింది. గౌతమ్ వైన్స్ అనే హోల్‌సేల్ సంస్థకు, ఒయాసిస్ బిస్లరీస్, విజేత బేవరేజస్ సంస్థల్లో వాటాలున్నాయని వివరించింది. అయితే, నాటు మద్యాన్ని విక్రయించారనే ఆరోపణలను మాజీ సీఎం ఆతిషి ఖండించారు. తాము గతంలో కంటే నాణ్యమైన మద్యాన్నే సరఫరా చేశామని వ్యాఖ్యానించారు.

# 96 గంటలు గడిచినా..

మొదటి పేజీ తరువాయి...

శ్రీశైలం జలాశయం వైపు నుంచి సొరంగం మొదలై పనులు జరుగుతున్న 13.8 కి.మీ వద్ద టన్నెల్ కూలింది. అక్కడే ఈ ఎనిమిది మంది చిక్కుకుపోయారు. 13.6 కి.మీ నుంచి 13.850 కి.మీ వరకు.. దాదాపు 250 మీటర్ల మేర ఎక్కడికక్కడ మట్టిదిబ్బలు కూలిపోయాయి. 15 ఫీట్లు, 10 వేల క్యూబిక్ మీటర్లలో బురద, వ్యర్థాలు పేరుకుపోయాయి. 4వేల నుంచి 5వేల లీటర్ల దాకా నీరు ఉబికి వస్తోంది. ఇవన్నీ సహాయక చర్యలకు ప్రతిబంధకంగా మారాయి. శనివారం అర్ధరాత్రి నుంచి మంగళవారం వరకు 10 దఫాలుగా సహాయక బృందాలు లోపలికి వెళ్లినా పేరుకుపోయిన బురద, వెల్లువలా ఉబికివస్తున్న నీరు కారణంగా ముందుకు వెళ్లే పరిస్థితులు లేకపోవడంతో వెనక్కి వచ్చేశారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు వివిధ ఏజెన్సీలకు చెందిన 52 మంది సొరంగం లోపలికి వెళ్లి సాయంత్రం 5:30 గంటలకు బయటకొచ్చారు. ఆ తర్వాత మరో బృందం టన్నెల్‌లోకి వెళ్లింది. సోమవారంతో పోల్చితే కొంత ఇనుప వ్యర్థాలను పక్కకు జరిపినట్లు తెలుస్తోంది. సిబ్బంది చిక్కుకుపోయిన 13.8 కి.మీ పాయింటు నుంచి 40 మీటర్ల పరిధి వరకు ప్రదేశం చాలా సున్నితంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఆ 40 మీటర్ల పరిధిని త్వరగా క్లియర్ చేసేందుకు తొలుత ప్రొక్లెయిన్‌లను ఉపయోగించాలని నిర్ణయించినప్పటికీ మరింత నష్టం జరిగే అవకాశాలుంటాయని, సహాయక బృందాలు కూడా ప్రమాదంలో పడే అవకాశాలుంటాయని కంపెనీ ప్రతినిధులు హెచ్చరించారు. ఫలితంగా కన్వేయర్ బెల్టు ద్వారానే బురదను తరలించాలని నిర్ణయించారు. అయితే ప్రమాద తీవ్రతకు దాదాపు రెండు కి.మీ మేర కన్వేయర్ బెల్టు దెబ్బతింది. దీన్ని మరమ్మతులను మంగళవారం ప్రారంభించారు. బుధవారం ఉదయం వరకు కన్వేయర్ బెల్టును అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. కన్వేయర్ బెల్టు అందుబాటులోకి వస్తే గంటకు 800 క్యూబిక్ మీటర్ల బురదను క్లియర్ చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రొక్లెయిన్ వెళ్లేందుకు అనువుగా ఐరన్ వ్యర్థాలను తొలగిస్తున్నారు. తర్వాత ప్రొక్లెయిన్‌ను ఉపయోగించి కన్వేయర్ బెల్టుతో బురదను బయటకు పంపిస్తారు.

**సెగ్మెంట్ బ్లాకులు కుంగి మట్టి దిబ్బలపై..**

ఎస్ఎల్బీసీ టన్నెల్లో కూలిన మట్టిని తరలించే ప్రయత్నం చేస్తే పెను ప్రమాదం తప్పదని నిపుణులు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. సొరంగంలో నీటి ఊట, మట్టి, రాళ్లు కూలి పడిన నేపథ్యంలో వాటిని తొలగించే ప్రయత్నం చేస్తే మరో 50 మీటర్ల దూరం టన్నెల్ కుప్పకూలే ప్రమాదం ఉందని లేఖలో పేర్కొన్నారు. సెగ్మెంట్ బ్లాకులు కుంగి మట్టిదిబ్బలను ఆసరాగా చేసుకొని ఉన్నాయని అంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు స్నిఫర్ డాగ్స్‌తో ర్యాట్ హోల్ మైనర్స్ లోపలికి వెళ్లారు. మెగా ఇంజనీరింగ్ కంపెనీకి చెందిన 22 మంది సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫకు చెందిన 52 మంది లోపలికి వెళ్లారు. ప్రత్యేకించి ర్యాట్ హోల్ మైనర్స్ టన్నెల్‌లో కూలిన మట్టిదిబ్బల ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ సెగ్మెంట్ బ్లాకుల్లో ఏర్పడిన పగుళ్లను గుర్తించారు. దీంతో అది కూడా కూలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వెన్కకి వెళ్లాలంటూ తమను అనుసరించిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని హెచ్చరించారు. బుధవారం ఎన్‌జీఆర్ఐ (నేషనల్ జియోలాజికల్ రీసర్చ్ ఆఫ్ ఇండియా), ఎన్‌ఆర్ఎస (నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ) ఆధ్వర్యంలో సహాయక చర్యలకు సంబంధించిన ప్రణాళిక చేయనున్నారు. ఈ బృందాల సభ్యులు లోపలకు వెళ్లి అక్కడ మట్టి నమూనాల ద్వారా సున్నిత ప్రదేశాలను నిర్దేశించడం, సాయిల్, ఖనిజాల పరిస్థితిని అంచనా వేయడం, రిమోట్ సెన్సింగ్ ద్వారా లోపల చిక్కుకున్న వారి జాడను కనుక్కోవడం వంటివి చేయనున్నారు. ఎన్‌హెచ్ఐడీసీఎల్ (నేషనల్ హైవేస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నుంచి నిపుణుల సలహాలను తీసుకుంటున్నారు. ప్రస్తుతం జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు, ఆర్మీ, నేవీ, సింగరేణి కలిపి 584 మంది సహాయక చర్యల్లో పాల్గొంటుడగా వీరికి బుధవారం నుంచి జీఎసఐ, ఎన్‌జీఆర్ఐ, ఎన్‌ఆర్ఎస నుంచి మరికొంతమంది తోడవుతారు.

# సీఎం రేవంత్‌కు కనీస అవగాహన లేదు

మొదటి పేజీ తరువాయి...

కాళేశ్వరం ప్రాజెక్టు, ఔటర్ రింగ్‌రోడ్డు, ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో జరిగిన అవకతవకలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ దర్యాప్తుకు డిమాండ్ చేసిన రేవంత్.. సీఎం అయ్యాక మాట మార్చారని విమర్శించారు. కృష్ణా జలాల్లో వాటా కోసం సమష్టిగా, రాజకీయాలకు అతీతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**15 రోజుల్లో రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడు..?**

రాష్ట్ర బీజేపీకి 15 రోజుల్లో కొత్త అధ్యక్షుడు వచ్చే అవకాశం ఉందని కిషన్‌రెడ్డి వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ కలిపి ఒకేసారి అధ్యక్షుల ఎన్నిక ప్రకటన వెలువడవచ్చని చెప్పారు. రాష్ట్రంలో రబీకి 9.8లక్షల టన్నుల యూరియా అవసరమని కేంద్ర, రాష్ట్ర అధికారుల సంయుక్త సమావేశంలో అంచనా వేయగా.. 10 లక్షల టన్నుల మేర కేంద్రం విడుదల చేసిందని వెల్లడించారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్ల యూరియా కోసం మళ్లీ రైతులు చెప్పులను క్యూలో ఉంచాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. తాను ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు ఎరువుల కొరతపై రైతులు ఆవేదన వ్యక్తం చేయగా.. కేంద్ర మంత్రి జేపీనడ్డాతో మాట్లాడి అదనంగా 48వేల టన్నుల ఎరువులను రాష్ట్రానికి ఇప్పించానని చెప్పారు. ఎరువుల కొరత లేదంటూ కొంత మంది ఉన్నతాధికారులు తనకు చెప్పడం విస్మయం కలిగించిందన్నారు.

**ఉద్యోగుల సమస్యలపై మాట్లాడరా..?: ఈటల**

హుజూరాబాద్/మద్నూర్, ఫిబ్రవరి 25: సీఎం రేవంత్ రెడ్డి సభ పెడితే.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇస్తారేమోనని ఆశించామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. 317 జీవో సవరిస్తామనో, 5డీఏలు విడుదల చేస్తామనో, హెల్త్ కార్డులు ఇస్తామనో, సీపీఎస్ రద్దు గురించో చెప్తాడనోని భావించామని.. ఒక్క హామీ కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లోని పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఈటల మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగికి రావాల్సిన బెనిఫిట్స్ కోసం 8శాతం లంచం ఇవ్వాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుందని ఎంపీ డీకే అరుణ ఆరోపించారు.



## కల్తీ ఆయిల్ పై వినూత్న ప్రదర్శన



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 25 (ప్రజా కలం) కల్తీ ఆహార పదార్థాలతో పాటు వంట నూనెలు నాణ్యమైన వాడదామని పట్టణానికి చెందిన విస్ డమ్ పాఠశాలకు చెందిన చిన్నారుల ప్లకార్డు ప్రదర్శన పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. ఇటీవల కల్తీ ఆహార పదార్థాలతో పాటు పంటనూనెల వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్న విషయం తెలిసిందే. కల్తీ నూనె తో తయారు చేసిన ఆహారంతో అనారోగ్యంతో పాటు ఒక్కోసారి ప్రాణాలు కూడా పోతున్నది తెలిసిందే. ఇంటి అవసరాలకు, వ్యాపారులకు తెలిసేలా అందరం నాణ్యమైన వంట నూనెను వాడదాం అని చాటి చెప్పేలా చిన్నారులు ప్రదర్శించిన తీరు అందరిని ఆలోచింప చేస్తోంది. మంగళవారం ఉదయం పాఠశాలకు వెళుతున్న సందర్భంగా చిన్నారులు ఇలా కనిపిస్తే మెట్ పల్లి "ప్రజా కలం" ఫొటో "క్లిక్" మనిపించింది.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి25(ప్రజా కలం)కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ని గెలిపించాలని టిపిసిసి డెలిగేటు సుజిత్ రావు అన్నారు.మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరి నరేంద్ర రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కారానికి ఈయన పట్టుదలతో కృషి చేస్తారని వారికి పట్టభద్రుల సమస్యలు అవగాహన ఉన్నదన్నారు.యువత మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రుల తరఫున ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. పట్టభద్రులకు అండగా ఉంటామని అన్ని విధాల ఈ సమస్యలకు ముందుండి పరిష్కరిస్తామని కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీగా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ, దామెర రాజశేఖర్ రెడ్డి, అశోక్,జిల్లా యూత్ మీడియా కో- ఆర్డినేటర్ కూన రాకేశ్,యూత్ నియోజకవర్గ సెక్రటరీ అమ్ముల పవన్, నల్లూరి సాగర్,మాజీ ఎంపీటీసీ సుదర్శన్,యండి జాఫర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపల్లి గణేశ్ గోపిడి, నరేశ్,బైండ్ల శ్రీకాంత్,కొంపెల్లి రాజయ్య, దుంగేరి నరేశ్,రెబ్బాస్ మల్లేశ్, ఎట్టెం మల్లేశ్, ముద్దం ప్రశాంత్, కూన సాయి తేజా,ప్రణయ్, వినీత్, సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

### శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను

## ఆలయమునకు బహుకరించిన జీరెడ్డి

ఎండపల్లి, ఫిబ్రవరి 25 : (ప్రజాకలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామం లో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయంలో మహాశివ రాత్రి సందర్భంగా శివ పార్వతుల



కళ్యాణం జరుపుటకు జీరెడ్డి అనూష-మహేందర్ రెడ్డి శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను ఆంజనేయ ఆలయామునకు బహుకరించారు. జీరెడ్డి అనూష మహేందర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం రోజున శివపార్వతుల విగ్రహాలను బహుకరించడం వలన చాలా సంతోషంగా ఉందని జీరెడ్డి మహేందర్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో సీతారామ ఆంజ నేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు కొత్తపేట గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు. జీరెడ్డి అనూష-మహేందర్ రెడ్డి దంపతులకు ఉత్సవ విగ్రహాలు బహుకరించినందుకు ఆలయ కమిటీ పాలకవర్గం భక్తులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన నియామకం

జగిత్యాల ఫిబ్రవరి 25 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): ఏఐటీయూసీ అనుబంధ సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ మేరు సంఘ భవనంలో మంగళవారం రోజు రాష్ట్ర కార్యదర్శి మారగొని ప్రవీణ్ ఆధ్వర్యంలో 13 మండలాల ప్రతినిధులు పాల్గొని మూడవ మహా సభ నిర్వహించుకుని ఈ సందర్భంగా జిల్లా సంఘం నూతన కార్యవర్గన్నీ ఏకగ్రీవం గా ఎన్ను కున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్ మాట్లాడుతూ మార్చి 28న పార్లమెంటు ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు




నూతన కార్య వర్గం ముఖ్య సలహాదారులుగా సుతారి రాములు,మునుగురి హనుమంతు, జిల్లా అధ్యక్షునిగా మెట్ పల్లి పట్టణనికి చెందిన ఏశమేని గణేష్,ప్రధాన కార్యదర్శి గా రామిల్ల రాంబాబు, సహాయ కార్యదర్శి మాడిశెట్టి కిరణ్ కుమార్, మల్లారపు నరసయ్య, పొన్నం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మామిడి రాజన్న, ఇల్లాల రవి, పొట్ట ప్రసాద్, కోశాధికారిగా పూదరి మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా కొమరోజి రాజేందర్ తదితరులను ఎన్నుకున్నారు.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం

### - అలరించిన విద్యార్థుల ఆటా, పాటా..

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 25(ప్రజా కలం) ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్, ఇంటర్ విద్యా మండలి పీ . ఆర్. ఓ. గా బాధ్యతలు నిర్వహిస్తున్న రావులపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యతోపాటు చక్కటి క్రమశిక్షణ, వినయ విధేయతలతో పాటు, సమయ పాలన అలవర్చుకున్నప్పుడే జీవితంలో మంచి గుర్తింపు పొందుతామని తెలిపారు. దాంతో పదిమందికి ఆదర్శంగా ఉంటామని, విద్యార్థులు గత సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించి, జాతీయ రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల్లో ప్రైవేటు కళాశాలకు ధీటుగా మంచి ర్యాంకులు సాధించారని అన్నారు.వారి మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అటు తల్లిదండ్రులకు, ఇటు చదివిన కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు రాబోయే పరీక్షల్లో ఉన్నత ఫలితాలు సాధించుటకు పలు అంశాలను, మెలకువలను కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ గా వ్యవహరిస్తున్న చిలకమారి శ్రీనివాస్ తెలిపారు. కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఎక్కడలేని విధంగా జిల్లాలోనే వినూత్నంగా విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్, ఉచిత మధ్యాహ్న భోజనము వంటి కార్యక్రమాలను నిర్వహించుటకు సహకరించిన మన ప్రిన్సిపాల్ కు రుణపడి ఉంటామన్నారు.కళాశాలలో నిర్వహించిన ప్రీ ఫైనల్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలను







అందజేశారు. అనంతరం జగిత్యాల జిల్లాలో ఉత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డు పొందిన కళాశాల ప్రిన్సిపాల్ నుఉపన్యాసకులు, పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.అనంతరం కళాశాలలో ఉన్నతమైన సేవలిందించినందులకు బెస్ట్ లెక్చరర్ గా ఎన్నికైన కరపే రాజేశ్వరరావును, కళాశాల ఆవరణలో పరిశుభ్రతకు ఎల్లవేళలా సహకారం అందించిన మున్సిపల్ సానిటరీ ఇంచార్జ్ మహ్మద్ ముజీబ్ లను కళాశాల ప్రిన్సిపల్ శాలువాతో సన్మానం చేశారు.విద్యార్థినీ విద్యార్థులు వివిధ వేషధారణలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.వార్షికోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించుటలో సహకరించిన ప్రతి ఒక్కరికి కళాశాల ప్రిన్సిపల్ ఆనందం కృతజ్ఞతలు తెలిపారు.

### మహాశివరాత్రి ని పురస్కరించుకొని జిల్లా లోని

## ఆలయాలలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు

- జాతరకి వచ్చే భక్తులకు భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి
- పెంబట్ల (దుబ్బ రాజన్న స్వామి), మల్లాపూర్ (కనక సోమేశ్వర స్వామి ) ఆలయాలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్







జగిత్యాల క్రైమ్, ఫిబ్రవరి 25 (ప్రజాకలం ప్రతినిధి) : సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని పెంబట్ల కోనాపూర్ గ్రామంలో గల పుణ్యక్షేత్రం దుబ్బ రాజన్న స్వామి, మల్లాపూర్ మండల కేంద్రంలో గల కనక సోమేశ్వర స్వామి జాతరల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా జరుగు జాతర కు ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం ఆలయంలో స్వామీ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. జిల్లా ఎస్పీ వెంట రూరల్ సీఐ కృష్ణ రెడ్డి, సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి, మల్లాపూర్ ఎస్.ఐ రాజు, తదితరులు ఉన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను

## పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

### పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్.ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలు




(ప్రజాకలం ప్రతినిధి) : ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతలు సమర్థవంతంగా అమలు అయ్యేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పి తెలిపారు. జిల్లా లోని ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పి స్వయంగా [illegible] చేయవలిసిన ఏర్పాట్ల గురించి అదికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 71 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 53 పట్టభద్రులు,18 ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పోలీస్ కేంద్రాల వద్ద బి.ఎన్.ఎస్.ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా తీవ్రంగా పరిగణిస్తాం అని తెలిపారు. ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘించినట్లు గమనించిన వెంటనే డైల్ 100 నంబర్కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి సి.ఐ నిరంజన్ రెడ్డి, ఎస్.ఐ రాజు సిబ్బంది తదితరులు ఉన్నారు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో

## మంద జ్యోతిని గెలిపించండి

### - డిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం హరీష్ గౌడ్




రుద్రంగి, ఫిబ్రవరి 25,(ప్రజాకలం ప్రతినిధి) మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి మంద జ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులైన విద్యావంతులు ఉద్యోగులు మేధావులను డి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి గడ్డం హరీష్ గౌడ్ కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి, పట్టభద్రులైన నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగి, ఉపాధి అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వాన్ని ప్రశ్నించి పోరాడేతత్వం గల ఉన్నత విద్యావంతురాలు ధర్మసమాజ్ పార్టీ నుండి ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి మంద జ్యోతి సీరియల్ నం. 09 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసనమండలికి పంపించినప్పుడు మాత్రమే మనకి న్యాయం జరుగుతుందని అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడడానికి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై వారి అభ్యర్థులను కోట్ల రూపాయల పెట్టుబడితో ఎన్నికల బరిలో నిలిపాయని, విద్యావంతులైనటువంటి నిరుద్యోగుల ఓట్లని కొనుగోలు చేసి మోసగించడానికి సిద్ధపడిన కార్పొరేట్ అభ్యర్థులను ఓడించడానికి పట్టభద్రులు తమ చేతిలో ఉన్న బలమైన ఆయుధం ఓటుతోనే బుద్ధి చెప్పాలని తెలిపారు.

## మోడల్ స్కూల్ లో ముందస్తు సైన్స్ డే వేడుకలు




మేడిపల్లి ఫిబ్రవరి 25 (ప్రజా కలం ప్రతినిధి)

ఉమ్మడి మేడిపల్లి మండలంలోని తెలంగాణ మోడల్ (ఆదర్శ )పాఠశాలలో ప్రిన్సిపల్ నాగ సుధారాణి ఆధ్వర్యంలో ముందస్తు సైన్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ను ఆవిష్కరించిన సందర్భంగా సైన్స్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను, మోడల్లను విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ప్రదర్శించారు. విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ జవాబులను ఇచ్చినటువంటి విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ డి.నాగ సుధారాణి గారు విద్యార్థులు ఇలాంటి మోడల్లను మరి ఎన్నో తయారు చేయాలని కొత్త విషయాలను ఆవిష్కరించాలని భావిభారత సైంటిస్టులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వి.సందీప్ కుమార్, బి.రవీందర్, డి.కవిత, వై.సరిత మరియు డి.కృష్ణ లతోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ప్రభురాజరాజేశ్వర స్వామి ఆలయం లో

## శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

భీమారం ఫిబ్రవరి 25 (ప్రజాకలం ప్రతినిధి)బుధవారం మహాశివరాత్రి సందర్భంగా భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని శ్రీ ప్రభు రాజేశ్వరాస్వామి శివాలయంలో బుధవారం ఉదయ , గౌరీ గణనాథ పూజ, స్వస్తి, పుణ్యవచనం హెూమం సామూహిక నవగ్రహా పూజ అఖండ దీపం తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు రుద్రాభిషేకం, అనంతరం స్వామివారి దర్శనం తీర్థ ప్రసాదాలు మళ్ళీ రాత్రి లకు భజన కార్యక్రమం, రాత్రి లింగోద్భవ సమయం న మళ్ళీ అభిషేకాలు పూజలు ఉంటాయని ఆలయ అర్చకులు శ్రీనివాస్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు





### స్వయంభు భీమేశ్వర స్వామి ఆలయం లో

## శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

భీమారం ఫిబ్రవరి 25 (ప్రజాకలం ప్రతినిధి)

బుధవారం మహాశివరాత్రి సందర్భంగా భీమారం మండల కేంద్రంలోని స్వయంభు వెలసిన శ్రీ భీమేశ్వర స్వామి శివాలయంలో ప్రతి ఏటా మూడు రోజులపాటు జరిగే శివరాత్రి వేడుకలు బుధవారం, ప్రారంభమవుతాయని గౌరీ గణనాథ పూజ, స్వస్తి, పుణ్యవచనం హెూమం సామూహిక నవగ్రహ శుక్రవారం ఉదయం స్వామి వారి కళ్యాణం మరియు అన్నదాన కార్యక్రమం ప్రత్యేక పూజ లింగోద్భవ సమయంన మళ్ళీ అభిషేకాలు పూజలు ఉంటాయని ఆలయ అర్చకులు నంబి గోపాలకృష్ణ అశోక్, శర్మ ,వినయ్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోతంగా పూజలు నిర్వహిస్తారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# మరింత ఆలస్యం

ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల చిరకాల వాంఛ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు. ఆరు నియోజకవర్గాల్లో 3 లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరు.. 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు.. నాలుగు దశాబ్దాల కాలంగా ముందుకు సాగడం లేదు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఫుల్ ఫోకస్ పెట్టింది. దీంతో సుమారు ఐదేళ్ల తర్వాత టన్నెల్ పనులు ఇటీవలే తిరిగి ప్రారంభమయ్యాయి. అంతలోనే అనుకోని ప్రమాదం జరిగింది.శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నల్గొండ జిల్లాకు నీటిని తరలించే ప్రాంతం పూర్తిగా నల్లమల అటవీ ప్రాంతం. పర్యావరణ నిబంధనల మేరకు ఓపెన్ కాలువ తవ్వే పనులు చేయాలంటే కష్టమైన పని. అందుకే టన్నెల్ ద్వారా నీటిని తరలించాలని నిర్ణయించారు. ఆయకట్టుకు సాగునీటిని మళ్లించేందుకు నిర్మిస్తున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం దేశంలోనే అతి పెద్దది. ఈ టన్నెల్ నాగర్ కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట దగ్గర మొదలై.. అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి దగ్గర పూర్తవుతుంది.శ్రీశైలం నీటిమట్టం 826 అడుగుల నుంచి నీటిని మళ్లించేలా.. నాలుగువేల క్యూసెక్కుల సామర్థ్యంతో 43.93 కిలో మీటర్ల దూరం టన్నెల్ బోరింగ్ మిషన్‌తో సొరంగం తవ్వుతున్నారు. దీనిద్వారా వచ్చిన నీటిని డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నింపాలి. శ్రీశైలం వైపు నుంచి చేపట్టిన ఇన్‌లెట్ సొరంగం 13.97 కిలోమీటర్ల తవ్వకం పని పూర్తయింది. నీళ్లు బయటకు వచ్చే ఔట్‌లెట్ వైపు నుంచి 20.4 కి.మీ. దూరం తవ్వారు. మొత్తమ్మీద మరో 9.6 కి.మీ. మేర సొరంగం ఇంకా తవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా సొరంగం 14వ కిలోమీటర్ దగ్గర ప్రమాదం జరిగింది.ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులో భాగంగా డిండి రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు నీటిని తరలించేందుకు.. 7.130 కిలోమీటర్ల మేర మరో సొరంగం కూడా చేపట్టారు. ఈ రెండో సొరంగమార్గం ఇప్పటికే తవ్వకం పూర్తయ్యింది. ఇది నల్లగొండ జిల్లా చందంపేట మండలం తెల్దేవరపల్లి నుంచి నేరెడుగొమ్ము వరకు ఉంది. టీబీఎంతో చేపట్టిన ఈ ప్రధాన సొరంగం పనులే పూర్తి కావాల్సి ఉంది. త్వరలోనే ఇవి పూర్తవుతాయని భావిస్తున్న తరుణంలో జరిగిన ఈ ప్రమాదం.. ప్రాజెక్టును మరింత ఆలస్యం చేస్తోంది.

భయంకరమైన ప్రాజెక్టన్న కేసీఆర్

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్‌లో జరిగిన ప్రమాదం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ రాజకీయాల్లో అగ్గి రాజేస్తోంది. శనివారం (ఫిబ్రవరి 22న) ఉదయం విధినిర్వహణలో ఉన్న సమయంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఒక్కసారిగా పైకప్పు కుప్పకూలింది. నాగర్ కర్నూల్ జిల్లా దోమలకుంట సమీపంలో 14 కిలోమీటర్ల తర్వాత మూడు మీటర్ల మేర పైకప్పు కూలటంతో ఈ ప్రమాదం సంభవించింది. ప్రమాద సమయంలో టన్నెల్‌లో 35 మంది కార్మికులుండగా.. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. చాలా మంది కార్మికులు టన్నెల్ నుంచి బయటకు వచ్చేయగా.. ఇప్పటికి కూడా అందులోనే కొంత మంది ఉండిపోయారు. వారి కోసం రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. డీఆర్ఎఫ్ సిబ్బంది, ఆర్మీ రంగంలోకి దిగి కార్మికులను కాపాడేందుకు కృషి చేస్తున్నారు.

ఉంటే.. మరోవైపు రాజకీయంగా టన్నెల్ ఓ చర్చకు దారి తీసింది. ఈ ప్రమాదానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీఆర్ఎస్ నేతలు వాదిస్తుంటే.. కేసీఆర్ సర్కారు చేసిన నిర్లక్ష్యం వల్లే ఈరోజు ప్రమాదానికి గురైందంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే.. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై కేసీఆర్ మాట్లాడిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే.. ఆ వీడియో 2016లోది కావటం గమనార్హం. తెలంగాణలో బీఆర్ఎస్ మొదటిసారి అధికారంలోకి వచ్చిన సమయంలో.. గత పాలకులు చేపట్టిన ప్రాజెక్టులు, వాటివల్ల తెలంగాణకు జరిగే నష్టాల గురించి అసెంబ్లీలో ఆనాడు సీఎంగా ఉన్న కేసీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు గురించి కూడా వివరించారు.అయితే.. ఎస్ఎల్‌బీసీ తవ్వుతున్న క్రమంలో శ్రీశైలం నిండినప్పుడల్లా టన్నెల్‌లోకి నీళ్లు వచ్చి మునిగిపోతుందని.. మళ్లీ వాటిని క్లియర్ చేయాల్సి వస్తుందని కేసీఆర్ చెప్పుకొచ్చారు. అమ్రాబాద్ టైగర్ ఫారెస్ట్ కావటంతో.. అడవిలోకి జనాలు వెళ్లొద్దు.. వెళ్తే అభ్యంతరం వ్యక్తం చేస్తుంటారు.. ఎవరో ఒకరు కోర్టుకెక్కుతున్నారు. పర్యావరణ సంఘాలు వస్తాయి.. ఇది పర్యావరణ వ్యతిరేకమంటాయి.. టన్నెల్‌లోకి గాలి, వెలుతురు వచ్చేలా ఏర్పాటు చేద్దామంటే కూడా చేయటానికి వీలు లేకుండా పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్ రెండు చివర్ల నుంచి వచ్చే గాలి పీల్చుకుంటూనే లోపల కార్మికులు టన్నెల్ తవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఇలా ఎవరైనా పెడతారా అని ప్రశ్నించారు. నీళ్లు ఇచ్చే విధానం ఇదేనా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ గురించి ఎప్పటి నుంచి వింటున్నాం.. ఇంకెన్ని ఏళ్లకు కంప్లీట్ కావాలి.. ఇది ఎవరి పాపం.. తెలంగాణ ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలంటూ కేసీఆర్ ప్రశ్నించారు======ఇది బోర్ చేసుకుంటూ వెనుక నుంచి లైనింగ్ చేసుకుంటూ వెళ్తారని.. దాన్ని ఒకవేళ వెనక్కి లాగేద్దామంటే లాగలేమని.. ఒకవేళ లాగాలంటే వెనుక చేసిన లైనింగ్ అంతా కూల్చేయాల్సిందేనని చెప్పుకొచ్చారు. ఇప్పుడు దాన్ని కొనసాగించటం తప్ప.. గత్యంతరం లేని భయంకరమైన పరిస్థితిలో కూరుకుపోయిన మరో ప్రాజెక్టు ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు అని కేసీఆర్.. ఆనాడే అసెంబ్లీలో వివరించారు. కాగా.. ఇప్పుడు టెన్నెల్‌లో ప్రమాదం జరగటంతో.. ఈ వీడియోను ఇప్పుడు వైరల్ చేస్తున్నారు.అయితే.. 2004లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. కాగా.. ఆ టన్నెల్ పనులు ఆలస్యంగా జరగటంతో 2016 వరకు కూడా కాకపోగా.. అప్పుడే అది ఒక డేంజరస్ ప్రాజెక్ట్ అని కేసీఆర్ తెలిపారు. ఇక.. అప్పటి నుంచి ఆ పనులు జరగకపోవటంతో.. మళ్లీ ఇటీవలే పనులు మొదలు పెట్టారు. పనులు మొదలుపెట్టిన నాలుగు రోజులకే టన్నెల్ పైకప్పు కూలటంతో.. రాజకీయ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## అభ్యంతరం లేని భూములకు
# అర్హత ప్రమాణంగా పట్టాలు మంజూరు

తుగ్గలి : మండల పరిధిలోని అన్ని గ్రామాల యందు అభ్యంతరం లేని భూములు అనధికారంగా అనుభవంలో గల వారికి అర్హత ప్రమాణంగా పట్టాలను మంజూరు చేయుటకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తుగ్గలి తహసిల్దార్ రమాదేవి తెలియజేశారు.సోమవారం రోజున విలేకరుల సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ జీవో నెంబర్ 30,జనవరి 29,2025 వెలువడిన ఉత్తర్వుల మేరకు అభ్యంతరం లేని భూమిని అనధికారంగా ఆక్రమించి అనుభవంలో ఉన్న వారికి ప్రభుత్వం సువర్ణ అవకాశం కల్పించిందని ఆమె తెలియజేశారు. అలాంటి భూములు కలవారు తమ పరిధిలోని గల సచివాలయాల యందు మార్చి 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలియజేశారు. దరఖాస్తు అనంతరం పూర్తి ఆధారాలను పరిశీలించి అర్హత కలిగిన వారికి ఇంటి పట్టాను మంజూరు చేస్తామని ఆమె తెలియజేశారు.అక్టోబర్ 15,2019కు పూర్వమే సదరు జాగా ఆక్రమణకు గురై ఉండాలని తహసిల్దార్ తెలియజేశారు. ఈ నిబంధనలకు అర్హులైన వారికి మాత్రమే పట్టాలు మంజూరు చేస్తామని ఆమె తెలియజేశారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రమాదేవి తెలియజేశారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా ఫేర్ వెల్ డే వేడుకలు..



గోదావరిఖని, ఫిబ్రవరి 25: (ప్రజా కలం ప్రతినిధి) అంతర్గాం మండలం లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో ఫేర్ వెల్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సదానందం మాట్లాడుతూ.. విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుని వారి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు పలుకుతూ.. రాబోయే పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని కోరారు. ముందుగా విద్యార్థులు తమ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం ప్రిన్సిపాల్ సదానందం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



# మార్చి లోపు రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి

- టీబీ అనుమానితులలో ప్రతి ఒక్కరికి పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి
- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలి
- రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





గోదావరిఖని, ఫిబ్రవరి 25: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులు మార్చి 20 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం నగరంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద రామగుండం నగరంలోని లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ ప్రాంతాల్లో 29 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను, 5 కోట్లతో సింగరేణి ఆఫీస్ నుంచి బస్ డిపో వరకు జరుగుతున్న డ్రైనేజీ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, మార్చి 20 లోపు ఈ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం అడ్డగుంటపల్లి లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. అర్బన్ ప్రైమరీ సెంటర్ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు ఎప్పుడు జరుగుతాయో అంచనా వేస్తూ వివరాలు నమోదు చేయాలని, ప్రసవానికి సమీపంలో గల గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు అనుసరిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రతిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో టిబి అనుమానితులందరికీ నిర్ధారణ పరీక్షలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఎన్.సి.డి సర్వే పూర్తి చేసి అభా కార్డులను జనరేట్ చేయాలని అన్నారు. అనంతరం రామగుండం నగర పురపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టీబీ శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఒకేసారి జనం అధికంగా గుమి కూడకుండా, ప్రణాళిక బద్ధంగా అనుమానితులందరికీ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి మణికేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

- కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు వివరించాలి
- బి.ఆర్.ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గులాబి సైనికులు పనిచేయాలి
- భవిష్యత్తు మనదే.. కలసికట్టుగా ముందుకు సాగుదాం
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ఫిబ్రవరి 25: (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది గులాబీ జెండా.. తెలంగాణ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసింది తొలి సిఎం కేసీఆర్ అని.. బిఆర్ఎస్ శ్రేణులు గులాబీ పార్టీ పటిష్టత గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భారత రాష్ట్ర సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీలో బిఆర్ఎస్ రామగుండం నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోరుకంటి చందర్ టిఆర్ఎస్ శ్రేణులు ఉద్దేశించి మాట్లాడారు..అబద్దాల హామిలతో గద్దెనెక్కినా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. రాబోయే రోజులు మనవే నని.. గులాబీ శ్రేణులు వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని చందర్ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన టిఆర్ఎస్ లోనే కొనసాగుతున్న శ్రేణు ల నిబద్ధత ఎంతో గొప్పదన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి వివరించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి పల్లెలో గులాబీ శ్రేణులు కలియతిరగాలని, బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమమే లక్ష్యంగా తాము పని చేశామని అయితే పదవుల కోసం మాత్రం ఉద్యమంలో తిరగ లేదని చెప్పారు. పదవులే ప్రధానంగా, హెూదలే లక్ష్యంగా ఉద్యమ పార్టీలో తిరగడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో ప్రజాక్షేత్రంలో టిఆర్ఎస్ శ్రేణులు తీసుకోవాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణ పై నేతలు, శ్రేణులతో కోరుకంటి చందర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశ ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, మాజీ జడ్పిటీసీ అముల నారాయణ, మాజీ కార్పోరేటర్లు పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ, కల్వచర్ల కృష్ణ వేణీ, బాదె అంజలి, ముదాం శ్రీనివాస్, గోపు అయిలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, అచ్చ వేణు, నూతి తిరుపతి, రాకం వేణు, జె .వి.రాజు, బోడ్డు రవీందర్,బోడ్డుపల్లి శ్రీనివాస్,కాల్వ శ్రీనివాస్, చెలకలపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, కన్నూరి సతీష్ కుమార్, కౌలిపాల మధుకర్ రెడ్డి, బండారి ప్రవీన్, ఆర్శనపల్లి శ్రీనివాస్, తుంగపిండి సతీశ్, మెరుగు పోశం, జక్కుల తిరుపతి, మామిడాల ప్రభాకర్, కొల లత, పిల్లి రమేష్, తోట వేణు, మేడి సదానందం, మాదాసు రామమూర్తి, చల్లా రవీందర్ రెడ్డి ఆడప శ్రీనివాస్, నీరటి శ్రీనివాస్ ముద్దసాని సంధ్యా రెడ్డి, స్వప్న తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా ప్రారంభమైన కొప్పోల్ మహా శివరాత్రి మహెూత్సవం



మెదక్ జిల్లా, ఫిబ్రవరి 25,ప్రజాకలం స్వయం భూ శ్రీ ఉమా సంగమేశ్వర స్వామి క్షేత్రం కొప్పోల్ కొత్తపేట లో మహా శివరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి అని ఆలయ కమిటీ అధ్యక్షులు బాపు రాజా తెలిపారు. మహా శివరాత్రి ఉత్సవం 25 వ తేదీ న గణపతి పూజ, పుణ్యాహ వచన, ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, ఆవహిత దేవతా హవనం తో ప్రారంభమయ్యి 28 న రాత్రి స్వామి వారి రథోత్సవం తో ముగిస్తాయని తెలిపారు. 27 న జరిగే జాతర రోజు న భక్తులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా వివిధ డిపార్ట్ మెంట్ అధికారుల సహాయ సమన్వయం తో కట్టు దిట్టమైన ఏర్పాట్లను చేశామన్నారు. కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి స్కూల్లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ వేడుకలు




రుద్రంగి, పిబ్రవరి 25, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఫేర్వెల్ పార్టీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా యాజమాన్యం, విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు. సినిమా పాటలకు స్టెప్పులేస్తూ ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఒత్తిళ్లకు లోనుకాకుండా. పరీక్షలు బాగా రాయాలని కరస్పాండెంట్ ఏలిగేటి నరేష్, ప్రిన్సిపల్ హరినాథ్ రాజ్ లు అన్నారు. విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న సమయంలో వారు సాధించిన విజయాలు, ఎదుగుదలపై గర్విస్తూ వారి భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు. వీడ్కోలు సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు చిరస్మరణీయమైన ప్రదర్శనను ప్రదర్శించడం ఈ కార్యక్రమంలో హైలైట్ అయింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తాం : ఎ డి ఈ అరుణ్ కుమార్



గొల్లపెల్లి ఫిబ్రవరి 25 ప్రజాకలం ప్రతినిధి గొల్లపెల్లి మండలంలోని బిబి రాజ్ పల్లి గ్రామంలో ఏ డి ఈ వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు సుమారు 1.5 లక్షలు ఖర్చుతో విద్యుత్ శాఖ ద్వారా 1.25 కే వి ఏ ఎస్సీ్ఫ ఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం చేసి వినియోగదారులకు విద్యుత్ అందించారు. విద్యుత్తు వాటడడం పై పలు సూచనలు చేశారు భద్రతా, పొదుపు రైతులకు మోటార్ల వద్ద కేపాసిటర్ ఏర్పాటు వలన కలిగే లాభాలను వివరించారు వేసవి కాలం దృష్ట్యా అన్ని గ్రామాల్లో నిరంతర విద్యుత్ సరఫరా కోసం చర్యలు తీసుకుంట్టున్నట్టు అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఏ ఈ రాకేష్ కుమార్, సిబ్బంది రమణ , శ్రీనివాస్, మారుతి గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# పట్టభద్రులకు,ప్రభుత్వానికి వారధి వుండే నరేందర్ రెడ్డి ని గెలిపించండి


- విఎన్అర్ టిం సభ్యుడు గోపగోని మల్లేశం గౌడ్



కాల్వ శ్రీరాంపూర్,పిబ్రవరి25:(ప్రజా కలం ప్రతినిధి)పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధి గా ఉండబోయే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్పోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గెలిపించాలని విఎన్అర్ టిం సభ్యుడు గోపగోని మల్లేశం గౌడ్ గ్రాడ్యుయేట్స్ కోరారు.మంగళవారం పట్ట భద్రుల ఇంటింటి ప్రచారం లో భాగంగా గంగారం,ఉశన్నపల్లె పెద్దంపేట,లక్ష్మీపూర్,పందిళ్ల,ఆరెపల్లి మల్లయ్య పల్లె,రాయ పేట పలు గ్రామాల్లో పర్యటన చేస్తూ పట్ట భద్రులను వారి అమూల్య మైన మొదటి ప్రాధాన్యత 1,వేసి అత్య దిక భారీ మెజారిటీ తో గెలిపించాలని విఎన్ అర్ టీం కాల్వ శ్రీరాంపూర్ మండల కోఆర్డినేటర్ గ్రాడ్యుయేట్స్ ని కోరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో సహచర భాగ స్వామ్యం వహించిన వారు పెరుగు ఈద సత్య నారాయణ రెడ్డి,భద్రి కాల్వ వేమారెడ్డి,మేడి అశోక్ ఎండీ రహీం,రాజు,జంగిలి తిరుపతి,అటికం శంకర్,రవి సదానందం,ఇల్లందు రమేష్,ఉదయ్,రవీందర్,మల్లేష్,పిదేవేందర్ రావు,కోడి నరేష్,సాగర్,మాన్ భాస్కర్,మేకల జనార్ధన్,తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి బార్ కౌన్సిల్ లో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా జువ్వాడి కృష్ణారావు ప్రచారం

మెట్ పల్లిబీ ప్రతినిధి ఫిబ్రవరి 25 ప్రజా కలం పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఈరోజు మెట్ పల్లి బార్ కౌన్సిల్లో న్యాయవాదులను కలిసి విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తుందని పార్టీ బలపరిచిన అభ్యర్థికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి న్యాయవాదులు కోటగిరి చైతన్య సురభి అశోక్ మధుసూదన్ రెడ్డి అబ్దుల్ హాఫీజ్ మోహన్ రెడ్డి రాజోజి భూమయ్య తదితరులు ఉన్నారు



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల



గొల్లపెల్లి ఫిబ్రవరి 25 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని లొత్తునూర్ గ్రామంలో ఇటీవల మాజీ ఎంపీటీసీ కాళ్ల సంతోషి- మారుతి తండ్రి కాళ్ళ రాయలింగు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ఓదార్చారు. వారి వెంట గోస్కుల జలంధర్,నక్క శంకర్,బలాభక్తుల కిషన్, అవారి చందు,దొంగన్న, రెడ్డి తదిరులున్నారు

## మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం



పెద్దపల్లి,ఫిబ్రవరి 25:(ప్రజాకలం ప్రతినిధి)మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా శాఖ ఎన్నికలు ఈనెల 20న పెద్దపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ ఎన్నికలో జిల్లా అధ్యక్షునిగా సుల్తానాబాద్ ఎంపీడీవో ఎన్.దివ్య దర్శన్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా దివ్యదర్శనరావు ఎన్నిక కావడం పట్ల తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయంలో దివ్యదర్శనరావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,రంగు రవి,గౌరవ అధ్యక్షులు ఎమ్.రమేష్ కుమార్,ప్రధాన కార్యదర్శి కె.మనోహర్ రెడ్డి,స్టేట్ కౌన్సిలర్ లు,డి.రవి,పి.సతీష్,ఉపాధ్యక్షులు,ఇ. అంజయ్య,స్పోర్ట్స్ సెక్రటరీ ఆకుల శివకుమార్,మధు సూదన్, మహేశ్వర్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,సుల్తానాబాద్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన పాలక వర్గం ఏకగ్రీవ ఎన్నిక



ఎండపల్లి, ఫిబ్రవరి 25 :(ప్రజాకలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, గౌరవాధ్యక్షులుగా మంగళవారం రోజున ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది రాజారాంపల్లి గ్రామం లోని అక్షర కిడ్స్ ప్రాథమిక పాఠశాల లో మండల స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం పాలక మండలి గడువు ముగియడం తో నూతన ఎన్నిక అనివార్యమైంది అధ్యక్షులుగా సీపెల్లి శంకర్, ఉపాధ్యక్షులుగా సింహరాజు సత్యనారాయణ, గౌరవాధ్యక్షులుగా ఎర్రోజు వెంకటాచారి లను ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణుల సమక్షం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగితా సంపూర్ణ పాలక మండలి అధ్యక్షుల అభీష్టంతో నియామకం జరుగనుంది. విశ్వబ్రాహ్మణ సంఘం ఎండపల్లి మండల నూతనంగా ఎన్నికైన పాలక మండలికి విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు, పలు పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు శుభాభినందనలతో కూడిన శుభాకాంక్షలు తెలిపారు ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నాగ సముద్రాల శ్రీనివాస్ సింహరాజు లక్ష్మణ చారి మడప బ్రహ్మయ్య దామోదర్ రవి వెలుసోడు తిరుపతి దక్షణమూర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి తిర గ్రామలలో ఎమ్మెల్సీ ప్రసన్నహరికృష్ణ కు మద్దతుగా ప్రచారం

### నాలుగు గ్రామాలలో ప్రచారం నిర్వహించిన పట్టభద్రులు



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 25 (ప్రజా కలంప్రతినిధి)

మండలంలోనిఎద్దండి,ములరాంపూర్,బర్దిపూర్,వేములకుర్తి గ్రామలలో మంగళవారం మాజీ సర్పంచ్ న్యాయవాది సంఘం సాగర్,సినియర్ జర్నలిస్ట్ అంకతి భరత్ కుమార్ లు గ్రామలలోని పట్టబద్రుల ఇల్లలో వారిని కలిసి ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 27 గురువారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరుస సంఖ్య 3 పైన మొదటి ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణ వేసి వారి మీద గెలిపించాలని కోరుతు కరపత్రాలు అందచేసి ప్రచారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో గ్రాడ్యుయేట్ లు అరె రమేష్, మాలేపు శంకర్ ,గుమ్మల నరేష్,భూమల సాయేందర్,దుబ్బాక సురేష్,అజయ్,ప్రదీప్ కర్క,విక్రమ్,గంగయ్య, సాయికుమార్,అశోక్ తదితరులు పాల్గోన్నారు.

## గాజుల రామస్వామి ని పరామర్శించిన కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి, ఫిబ్రవరి 25 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లోని మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం సోదరుడు గాజుల రామస్వామి అనారోగ్యం తో ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయ్యి వచ్చినందున విషయం తెలుసుకు న్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి ఇంటికి వెళ్లి మంగళవారం రోజున గాజుల రామస్వామిని పరామర్శించడం జరిగింది మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ కో-ఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్ కృష్ణ సిరిమల్ల గురువయ్య జక్కుల తిరుపతి మంతెన సతీష్ మంతెన అంజయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

### - సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.మాధవ రావు

పెద్దపల్లి,ఫిబ్రవరి 25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

వేసవిలో వినియోగదారులకు మెరుగైన,నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి లోడ్ కు అనుగుణంగా సిబ్బంది,అధికారులు అహర్నిశలు శ్రమిస్తూ ముమ్మర చర్యలు చేపట్టామని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.మాధవ రావు తెలిపారు.ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోడ్ పెరిగే అవకాశం ఉన్న చోట మంగళవారం వరకు 39 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని,06 ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని చెప్పారు.గత మూడు నెలల నుండి వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిపడా



మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు.బంచెడ్ ఫీడర్లు ఉన్న చోట వీసీబీలు పెట్టడం వలన ఫీడర్లు వేరు చేయడం వలన అంతరాయాలు తగ్గుతాయని వివరించారు.ఇప్పటి వరకు 10 బంచెడ్ ఫీడర్లు వేరు చేశామన్నారు.ఇలా చేయడం వలన అన్ని ఫీడర్లు వేరుగా ఉండటం వలన వినియోగదారులకు అంతరాయాలు ఉండవని వివరించారు.పీక్ లోడ్ సమయాల్లో ట్రాన్స్ఫార్మర్ల లోడ్ తెలుసుకోవడానికి తప్పనిసరిగా ట్యాంగ్ టెస్టర్ రీడింగ్ తీసుకుంటున్నామని చెప్పారు.తద్వారా పీక్ లోడ్ పెరిగే ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచవచ్చని చెప్పారు.సబ్ స్టేషన్లో సూక్ష్మ లోపాలను గుర్తించడానికి థర్మల్ ఇమేజింగ్ కెమెరాలను వాడుతున్నామని,సూక్ష్మ లోపాలను వెంటనే కనుగొని సరిచేస్తూ అంతరాయాలు లేకుండా చేస్తున్నామని చెప్పారు.వోల్టేజ్లో హెచ్చుతగ్గులు లేకుండా కెపాసిటర్ బ్యాంకులు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యుత్ సరఫరా వ్యవస్థలో రియాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ గణనీయంగా మెరుగుపరచడానికి కెపాసిటర్ బ్యాంకులు దోహదపడుతున్నాయని అన్నారు.ఇప్పటి వరకు లైన్లలో 15 కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం జరిగిందని,వీటి వలన సబ్ స్టేషన్,లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తు న్నదన్నారు.నష్టాలు కూడా చాలా వరకు తగ్గుతాయని తెలిపారు.సాంకేతిక నష్టాలు గణనీయంగా తగ్గుతాయని,పరికరాల మన్నిక కూడా చాలా కాలం పెరుగుతుందని అన్నారు.పూర్తిగా వేసవికి సన్నద్ధం అయ్యామని ఎటువంటి అంతరాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు.ముందస్తుగా వేసవి కార్యాచరణకు పూర్తిగా సిద్ధం అయ్యామని తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమ్మైల్ అంజిరెడ్డి ని గెలిపించండి



ఎలిగేడు,ఫిబ్రవరి 25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పట్టభద్రుల కోసం అనుక్షణం పోరాడే బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమ్మైల్ అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల బీజేపీ నాయకులు రాయపాక మనోహర్,మల్లారపు అంజయ్య పట్టబద్రులను కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డి పక్షాణ వారు ప్రచారం చేస్తూ గ్రామంలోని పట్టభద్రుల ఓటర్లను కలిసి ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్, అదిలాబాద్,మెదక్ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్ధించారు.ఈ సందర్భంగా రాయపాక మనోహర్,మల్లారపు అంజయ్య మాట్లాడుతూ తెలంగాణలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఆశలను అడియాసలు చేశాయని ఆరోపించారు.ఉద్యోగాల కల్పన,నిరుద్యోగ భృతిపై తప్పుడు వాగ్దానాలు చేయడం ద్వారా బిఆర్ఎస్,కాంగ్రెస్ రెండూ నిరుద్యోగ గ్రాడ్యుయేట్ల ప్రయోజనాలను పణంగా పెడుతున్నాయని ఆరోపించారు.నెలకు 4వేల నిరుద్యోగ భృతి అందిస్తామని అధికార కాంగ్రెస్ హామీ ఇచ్చి ఏడాది గడిచినా,ఇప్పటివరకు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని వారు ఆరోపించారు.చదువుకున్న గ్రాడ్యుయేట్ల గొంతుకగా వారి ప్రయోజనాలను కాపాడటానికి చిన్నమ్మైల్ అంజిరెడ్డి కృషి చేస్తారని భరోసా ఇచ్చారు.పట్టబద్రులంతా బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఉపాధ్యాయులు నిజాయితీతో ఓటేయండి

### - సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్

### - టీచర్స్ ఎమ్మెల్సీగా అశోక్ కుమార్‌ను గెలిపించుకుందాం

### - ఉపాధ్యాయ సంఘాల నేతలు

పెద్దపల్లి,ఫిబ్రవరి 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఉమ్మడి కరీంనగర్,మెదక్,నిజామాబాద్,అదిలాబాద్ నియోజక వర్గం నుండి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న టీపీటీఎఫ్ అభ్యర్థి యెర్రగుంట అశోక్ కుమార్ కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించుకుందామని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెరడేషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నన్నబోయిన తిరుపతి,బహుజన టీచర్స్ ఫెరడేషన్ రాష్ట్ర అద్యక్షుడు కొమ్ము రమేష్,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాంపెల్లి లక్ష్మన్ కోరారు.పీటీఎఫ్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్ కు మద్దతుగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నన్నబోయిన తిరుపతి మాట్లాడుతూ వై.అశోక్ కుమార్ 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ టీపీటీఎఫ్ లో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకులుగా ఉపాధ్యాయ విద్యారంగ సంక్షేమం కొరకు నిరంతరం ఉద్యమాలు చేశారన్నారు.విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన నాయకులుగా పేరు ప్రఖ్యాతలు గడించారని అన్నారు.నిజాయితీకి,నిబద్ధతకు,నిస్వార్థతకు మారు పేరుగా నిలిచిన అశోక్ కుమార్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా సరైన అభ్యర్థి అన్నారు.ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో అశోక్ కుమార్ ని మొదటి ప్రాధాన్యతా ఓట్లతో గెలిపించాలని కోరారు.బహుజన టీచర్స్ ఫెరడేషన్ రాష్ట్ర అద్యక్షుడు కొమ్ము రమేష్ మాట్లాడుతూ 36 ఏండ్లు విద్యారంగ,ఉపాధ్యాయుల సమస్యలపై ఉద్యమాలు చేసిన,ఉపాధ్యాయుల సమస్యలు తెలిసిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించుకోవలసిన అవసరం ఉపధ్యాయులపై ఉందన్నారు.ఉద్యమకారునికే ఉపాధ్యాయ సమస్యలు తెలుస్తాయని,నిజాయితీగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తున్న అశోక్ కుమార్ పై.రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థల యజమానులు ధన బలంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని చూస్తున్నారని,ధన రాజకీయాలను




ఓడించాలన్నారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న టీపీటీఎఫ్ అభ్యర్థి యెర్రగుంట అశోక్ కుమార్ కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు.యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాంపెల్లి లక్ష్మన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి అశోక్ కుమార్ గెలుపుకు సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు ఓటేయాలని కోరారు.కార్పొరేట్ సంస్థలకు చెందిన వ్యక్తులు గెలిస్తే ప్రభుత్వ విధ్య నిర్వీర్యం చేస్తారని,ప్రభుత్వ పాఠశాలలో పని చేసే గెజిటెడ్ హెచ్ఎం,నిరంతర పోరాట నాయకులు అశోక్ కుమార్ అభ్యర్థిత్వాన్ని బలపరచి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు.టీపీటీఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యెర్రగుంట అశోక్ కుమార్ మాట్లాడుతూ 317 జీఓ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,కేజీబీవీ ఉపాధ్యాయులకు నమ్మె కాలపు వేతనం ఇప్పిస్తానని తెలిపారు.వారికి కనీస వేతన అమలు చేయిస్తామని,పెండింగ్‌లో ఉన్న నాలుగు వేల కోట్ల బకాయిలు,పదవీ విరమణ పొందిన వారికి పెన్షనరీ బెనిఫిట్స్,మంచి ఫిట్మెంట్‌తో పీఆర్సీ ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు.గురుకుల పాఠశాల టైంటేబుల్ మార్పిడి చేయిస్తామని,ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ అమలు చేసి ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 57 ప్రకారం నెలవారీ ప్రమోషన్, అర్హత ఉన్న టీచర్లకు జేఎల్,ఎంఈఓ,డిప్యూటీ డీఈఓ,డైట్ లెక్చరర్ల ప్రమోషన్ ఇప్పిస్తామన్నారు.మోడల్ స్కూల్ టీచర్లకు 010 కింద వేతనాలు ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో నిరంతరం పోరాడుతానని తెలిపారు.27న జరిగే ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సిహెచ్ పోచయ్య,పర్శరాములు గౌడ్,పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు జీవన్ రాజు, సీనియర్ ఉపాధ్యాయులు కోల రాజమల్లు,విశ్రాంత ఎంఈఓ డానియల్,సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులు దేవదానం,సీనియర్ విశ్రాంత హెచ్ఎం నేదునూరి కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఐసిఐసిఐ బ్యాంకు ఆధ్వర్యంలో ఆదాయపు పన్ను పై అవగాహన..

గోదావరిఖని, ఫిబ్రవరి 25: (ప్రజా కలం ప్రతినిధి)

ఆర్జీ.1 జియం కార్యాలయంలో ఆదాయపు పన్ను ప్రణాళికల పై ఐసిఐసిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో టాక్స్ ప్లానింగ్ పై మంగళవారం జిఎం ఆఫీస్ మీటింగ్ హాల్ నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్ హాజరై మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగుల ఆదాయపు పన్ను మినహాయింపు ప్లానింగ్ ఏవిధంగా చేసుకోవాలో




తెలియజేశారు. ఉద్యోగులు ఏదైనా లోన్స్, వ్యక్తిగత లోన్స్, హౌసింగ్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ ఇతర లోన్స్ తీసుకున్నప్పుడు దానిని ట్యాక్స్ నుండి మినహాయిపు పొందుటకు చేపట్టవలసిన ప్రణాళికలు తెలిపారు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ లను అనుసరించి పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించడానికి జీతం ఆదాయంపై పన్ను మినహాయింపులను, పాత పన్ను, కొత్త పన్ను విధానంలో భేదాలను వివరించారు. పాత ఆదాయపన్ను స్లాబ్, నూతన ఆదాయపన్ను స్లాబ్ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, డిజియం ఫైనాన్స్ ధన లక్ష్మి భాయి, సీనియర్ పిఒ హనుమంత రావు, సారంగపాణి, ఐసిఐసిఐ బ్యాంక్ జోనల్ హెడ్ సతీష్ పాల్ రెడ్డి, రీజియనల్ హెడ్ రవీందర్ రావు, బ్రాంచ్ మేనేజర్ హుస్సేన్, సి.ఎ రాజ్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## పేదల కష్టాలు తెలిసిన మేధావిని ఎన్నికల్లో గెలిపించండి

### -తీన్మార్ మల్లన్నటీం జిల్లా ఆధ్యక్షుడు స్వామి

పెద్దపల్లి,ఫిబ్రవరి 25:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

మెదక్,అదిలాబాద్,నిజామబాద్,కరీంనగర్ పట్టాభధ్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేదల కష్టాలు తెలిసిన అభ్యర్థిని గెలిపించాలని తీన్మార్ మల్లన్నటీం పెద్దపల్లి జిల్లా ఆధ్యక్షుడు గుండవేణ స్వామి కోరారు.జిల్లా కేంద్రంలోని



కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా,పేదవర్గాల నుండి ఎదిగిన విద్యావంతుడిగా,మేధావిగా, బహుజన బిడ్డగా,19యేళ్ళ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని వదలి నిరుద్యోగుల సమస్యను శాసనమండలిలో బలంగా వినిపించగల ప్రసన్న హరిక్రిష్ణకు తాము మద్దతునిస్తున్నట్లు స్వామి పేర్కొన్నారు.ప్రభుత్వాన్ని నిలదీసి నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం,మెరుగైన విద్యావిధానం కోసం,బడ్జెట్ కేటాయించేలా పోరాటం చేయగల శక్తి హరిక్రిష్ణకు ఉందన్నారు.విద్యను కార్పొరేట్ చేసి వ్యాపారంచేస్తూ,ఆస్తులు సంపాదించుకోడానికి విద్యాసంస్థల యజమానులు పోటీ చేస్తున్నారని,ఈ ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలని స్వామి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు విజయ్ యాదవ్,ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్,పెద్దపల్లి మండల అధ్యక్షులు నుంపెల్లి శీవదాస్,తైతరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - మహిళా సాధికారత పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,ఫిబ్రవరి 25:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

కుటుంబం,దేశాభివృద్ధి కొరకు మహిళా సాధికారత ఎంతో అవసరమని,మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మహిళా సాధికారత పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి ఫిబ్రవరి 28 వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని నిర్వహిస్తుందని అన్నారు.కుటుంబం అభివృద్ధి మహిళల చేతిలోనే ఉంటుందని అన్నారు.మహిళలకు ఆర్థికపరమైన అంశాలపై సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు.మహిళల చేతిలో సంపద ఉంటేనే పొదుపు అధికంగా ఉంటుందని,ఆర్థిక ప్రగతికి పొదుపు చాలా కీలకమని,ప్రతి ఒక్కరు పొదుపు అలవర్చుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఆర్థిక అక్షరాస్యత ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# పేకాట రాయుళ్ల అరెస్టు

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 25: బుగ్గారం మండలం లోని చిన్నాపూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని తెలిసిన సమాచారం మేరకు బుగ్గారం పోలీసులు వెళ్లగా సుధాకర్,రాజేశం,బుచ్చయ్య, తిరుపతి, నరేష్, చిన్న గంగారాం, అంజి, మొగిలి, మహేష్ మరియు శ్రావణ్ లు పేకాట ఆడుతుండగా పట్టుకోవడం జరిగింది. వీరి నుంచి 7,030 రూపాయలు స్వాధీనం చేసుకుని సిజ్ చేయడం జరిగింది. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

### నాయకన్ గూడెం రోడ్డు ప్రమాద బాధితులకు

# మెరుగైన వైద్యం అందించండి

**- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు**



పాలేరు ఫిబ్రవరి 25( ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నాయకన్ గూడెం గ్రామం నుంచి మిరపతోటకు కూలీలతో వెళ్తున్న ప్యాసింజర్ ఆటోను అదే ప్రాంతంలో అతివేగంగా వస్తున్న ఓ కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు అవ్వగా. మరో పది మందికి స్వల్పగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. విషయం తెలుసుకున్న పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను మంత్రి ఆదేశించారు. ఘటన పై విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



వైరా ఫిబ్రవరి 25( ప్రజా కలం న్యూస్) కొణిజర్ల/ ఏన్కూరు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మంగళవారం వైరా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి కొణిజర్లలో మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు సూరంపల్లి రామారావు, ఏన్కూరులో కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వర్ణ రామారావు నివాసాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత కొణిజర్లలో కొనకంచి మోషే తల్లి రోజమ్మ ఇటీవల మృతి చెందగా.. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏన్కూరు మండలం జన్నారం గ్రామంలో గుత్తా వెంకటేశ్వరరావు తండ్రి మరణించగా.. వారి కుటుంబ సభ్యులను ఎంపీ రఘురాంరెడ్డి పరామర్శించి.. అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను,, నాయకులు స్వర్ణ ప్రహ్లాద రావు, ముక్తి వెంకటేశ్వరరావు, నల్లమల శివకుమార్, కట్ల సత్యనారాయణ, మేకా ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు

**- ట్రాఫిక్ ను నియంత్రించేందుకు ప్రత్యేక ప్రణాళిక**

**- ముదిగొండ సీఐ ఓ. మురళి**

మధిర ఫిబ్రవరి 25( ప్రజా కలం న్యూస్)

ముదిగొండ మండలం పరిధిలోని మంగళవారంవల్లాపురం గ్రామంలో ఉన్న పురాతనమైన శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం వద్ద శివరాత్రి పర్వదినం సందర్భంగా జరిగే జాతరలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ముదిగొండ సీఐ ఓ. మురళి తెలిపారు.అంతేకాకుండా జాతరకు ప్రజలు తీసుకువచ్చే వాహనాల వల్ల ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని స్పష్టం చేశారు. వేలాదిమంది భక్తులు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సరిహద్దుల్లోని జిల్లాల నుంచి హాజరవుతారని పేర్కొన్నారు.ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఖమ్మం సీపీ సునీల్ దత్ ఆదేశాలతో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకుంటుందని వివరించారు. జాతరపై అడుగడుగున పోలీస్ నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా పోలీస్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి జాతరను పర్యవేక్షిస్తామని చెప్పారు.



# మాజీ మంత్రి ఈశ్వర్ పై ప్రభుత్వ విప్ ఆడ్లూరి ఆగ్రహం



గొల్లపెల్లి ఫిబ్రవరి 25 ప్రజాకలం ప్రతినిధి మండల కేంద్రంలోనీ వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై ఫైర్ అయ్యారు. లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పద్నాలుగు నెలలుగా బయటికి రాకుండా ఉండి ఇప్పుడు కొత్తగా రోళ్ళవాగు దగ్గరకు వెళ్ళి రోళ్లవాగును అశ్రద్ధ చేస్తున్నారు,ప్రాజెక్టును పట్టించుకోవడం లేదని మంత్రి హోదాలో ఉండి ప్రాజెక్టుకు సంబంధించి ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురకపోవడం వల్లనే ప్రాజెక్ట్ పూర్తి కాలేదని మీ హయంలో పని చేసిన అధికారులె చెప్తున్నారని ఈశ్వర్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మేడారం రిజర్వాయర్ నుండి కరీంనగర్,సిద్దిపేట,సిరిసిల్లకు హరీష్ రావు నీటిని ,కాళేశ్వరం లింక్2 ద్వారా తీసుకెళ్తుంటే దాని పైన ఒక్క మాట్లాడక పొగా పది సంవత్సరాలు అధికారంలో ఉండి కాంట్రాక్టర్ దగ్గర కమీషన్లకు కక్కుర్తి పడినా మీరు నిర్మాణలను అశ్రద్ధ చేసి పని జరగకుండా చేశారన్నారు రోళ్లవాగుకు సంబందించిన ఎస్ కె ఎన్ ఆర్ ఏజెన్సీ కాంట్రాక్టు కు సంబందించిన కాంట్రాక్టర్ ఈశ్వర్ బాగోతాన్ని మొత్తం మాకు చెప్పారని గోదావరిలో నీరు లేకపోతే రైతుల సాగుకు ఇబ్బంది కలగకూడదని సిఎం రేవంత్ రెడ్డి ,మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఒక టిఎంసి నీటిని గోదావరిలోకి విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకున్నాం ప్రాజెక్ట్ గురించి ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకెళ్ళి ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకువచ్చి రోళ్లవాగును పూర్తి చేస్తాం అన్నారు కొప్పుల ఈశ్వర్ టైం డేట్ చెప్పు చర్చకు సిద్ధం అని అన్నారు.మిల్లర్లు 3 నుండి 4 కిలోలు కట్టింగ్ చేస్తున్నారని పెగడపెల్లి రైతులు వచ్చి నీకు చెప్తే అప్పుడు మంత్రి హోదాలో ఉండి కూడా వెళ్లి మిల్లర్లతో మాట్లాడుకొండి అని రైతులకు పట్టించుకోకుండా ఇప్పుడు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదని ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిషాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా ,సంతోష్, రెవెల్ల సత్తన్న,నేరెళ్ల మహేష్, ఆకుల సుమన్ , ప్రశాంత్,జాన్ అరవింద్,వెంకన్న ,లింగన్న,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# బీడీ కార్మిక సంఘ నాయకునికి ఘన నివాళులు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి 25 ( ప్రజా కలం) కమ్యూనిస్టు పార్టీ నేత కార్మిక సంఘ నాయకుడు స్వర్గీయ కామ్రేడ్ కడకుంట్ల గంగారాం బీడీ కార్మికుల హక్కుల కోసం సంక్షేమం కోసం పోరాడి సాధించిన హక్కులు స్థిర స్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు తేదీ 25 ఫిబ్రవరి 25 మంగళవారం రోజున కామ్రేడ్ కడకుంట్ల గంగారం 33వ వర్ధంతి సభ సందర్భంగా సి.ప్రభాకర్ భవన్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం నేతలు మాట్లాడుతూ 1992 సంవత్సరం పూర్వం బీడీ కార్మిక సంఘం 1963 లో కార్మికుల కూలి వేతనాలు పెంపు తో పాటు పిఎఫ్ ప్రావిడెంట్ ఫండ్ బోనస్, కరువు బత్యం కావాలని సి. ప్రభాకర్ తో సమానం కలిసి పని చేశారని వివరించారు అంతేకాకుండా భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేపట్టి ఎంతో మంది పేదలకు ఇండ్లు ఇప్పించారని బీడీ కార్మిక దవఖాన నెలకొల్పారని అన్నారు చేనేత కార్మికులకు సహకార సంఘం నెలకొల్పి వారి హక్కుల కోసం వేతనాల కోసం సంక్షేమం కోసం నిరంతరం పోరాడా రని మరియు కోరుట్ల పట్టణంలో మొట్టమొదటిసారిగా సూపర్ బజార్ ఏర్పాటు చేసి పేదలందరికీ బియ్యం,చక్కెర గోధుమలు, కిరోసిన్ లాంటి నిత్యవసర వస్తువులు ప్రభుత్వం నిర్ణయించిన రేటుకే ఇచ్చారని పేర్కొన్నారు సూపర్ బజార్ కు రెండుసార్లు అధ్యక్షులుగా పని చేశాడని అలాగే కోరుట్ల గ్రామ సర్పంచు ఎన్నికలలో పోటీ చేసి సమీప అత్యధిక కేవలం 11 ఓట్లతో వెనుకబడ్డాడని అయినా ఆత్మ సైరన్ తో కొన్ని వార్డులు గెలిపించుకున్నారని అంతేకాకుండా మండలంలోని యూసుఫ్ నగర్ సర్పంచ్గా మెట్టుపల్లి లోని వెల్లుల్ల సర్పంచ్ గా మేడిపల్లి మండలంలోని కొండాపూర్ సర్పంచ్ గా వారి హాయంలోనే గెలిచారని వివరించారు అలాంటి మహోన్నత వ్యక్తి లేని లోటు భారత కమ్యూనిస్టు పార్టీకి కార్మిక వర్గానికి తీరనిలోటని వారి ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు కార్మిక సంఘ గల నేతలు ఐకమత్యంతో ముందుకు సాగాలని వివరించారు ఈ వర్ధంతి సభలో సిపిఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు చెన్న విశ్వనాథం మాజీ కౌన్సిలర్ మౌలానా బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్నం రాధా, సాంబార్ మహేష్, రాస భూమయ్య,కొక్కుల గంగాధర్,అందే వంశీకృష్ణ, ఎండి సమీర్, ఎన్నం రాజు, రాస గీత, క్యాతం సహా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సాంబ శివుని సన్నిధిలో కుంకుమ పూజలు - గీతాహవణ యజ్ఞం



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 25:

మహా శివరాత్రి జాతర ఉత్సవాలలో భాగంగా బుగ్గారం మండల కేంద్రం లోని సంతాన సాఫల్య శ్రీ సాంబ శివ నాగేశ్వర ఆలయంలో మాతలచే కుంకుమ పూజలు, జంటలచే గీతా హవణ యజ్ఞం లు నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ మసర్థి రాజిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ శ్రీహరి మౌన స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో పలువురు వేద పండితులు మాతలచే కుంకుమ పూజలు చేయించారు. లోక కళ్యాణం కోసం మాతలు అత్యంత భక్తి శ్రద్ధలతో లక్ష్మీ దేవిని అష్టోత్తర శతనామావళితో అర్చన చేశారు. సామూహికంగా మంగళ హారతులు ఇచ్చి అమ్మవారికి అర్పించారు.

**18 కుండలాలతో "గీతా హవణ యజ్ఞం"**

బుగ్గారంలోని శ్రీ సాంబశివ నాగేశ్వర ఆలయ ప్రాంగణంలో 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. 18 కుండలాలచే గీతా హవణ యజ్ఞం నిర్వహించారు. మంచిర్యాల జిల్లా రోటిగూడెం లోని గీతా ధర్మ ప్రచార కేంద్రం నిర్వహకులు శ్రీశ్రీశ్రీ - శ్రీ హరి మౌన స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వేద పండితులు, శ్రీ మద్భగవద్గీత సత్సంగ వెల్ఫేర్ సొసైటీ మంచిర్యాల బృందంచే గీతా పారాయణం చేశారు. పలువురు పండితులు, ఆధ్యాత్మిక ప్రముఖులు ప్రసంగిస్తూ భక్తి, పూజలు, యజ్ఞాలు, లోక కళ్యానార్థం చేసే యజ్ఞ - యాగాల గూర్చి, వాటి ఫలితాల గురించి వివరించారు. బుగ్గారంలోని హమాలీ సంఘం ఆధ్వర్యంలో చేసిన రుచి కరమైన వంటకాలతో అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో శివ దీక్షా స్వాములు, ఆలయ కమిటి చైర్మన్ మసర్థి రాజిరెడ్డి, చుక్క గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సుద్దాల శరత్ చందర్, వేద పండితులు శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి, పడాల రామస్వామి, ముంజ నారాయణ గౌడ్, అగస్త మహారాజ్, ప్రమోద్ శర్మ, కంచర్ల శివ శంకరాచారి, ఆలయ అర్చకులు సాత్పడి రంగయ్య, ఆలయ కమిటీ సభ్యులు కటుకూరి అంజయ్య, బొద్దుల లక్ష్మణ్, పొలంపల్లి మల్లేశం, పెద్దనవేణి రాఘయ్య, తాడేపు లింగన్న, కొత్తపల్లి గంగాధర్, బిఆర్ఎస్ నాయకులు దసర్తి పూర్ణ చందర్, భారతపు రాజ శేఖర్, ఆకుల శేఖర్, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి జన్మదిన వేడుకలు





పెద్దపల్లి,ఫిబ్రవరి 25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.దాసరి జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ అద్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తావద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పేదలకు అన్నదానం చేశారు.అనంతరం దాసరి నివాసం వద్ద పలువురు పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే దాసరి కి పూలమాలలు వేసి శాలువాలు కప్పి సత్కరించారు.పార్టీ శ్రేణులు,అభిమానులు, కుటుంబ సభ్యుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే దాసరి తన జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు.తన పుట్టిన రోజున అన్నదానం తోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన పార్టీ శ్రేణులకు,అభిమానులకు కృతజతలు తెలిపారు.అనంతరం పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో దాసరి మనోహర్ రెడ్డి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని,పట్టణానికి అన్ని వైపులా డబుల్ రోడ్ల నిర్మాణం,భావితరాలకు ఉపయోగపడే విధంగా ఎల్లమ్మ,గుండమ్మ చెరువు కట్ట నిర్మాణం,మాతా శిశు కేంద్రం తోపాటు అనేక అభివృద్ధి పనులు చేశారని పేర్కోన్నారు.రాబోయే రోజుల్లో పెద్దపల్లికి తిరిగి శాసనసభ్యులుగా ఎన్నుకోడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యకారమంలో పలువురు బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, దాసరి అభిమానులు పాల్గొన్నారు.

### పర్యాటకులను ఆకర్షించేలా

# అర్బన్ ఫారెస్ట్ పార్క్..

**- అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో మరింత గ్రీనరీ పెంచేలా మొక్కలను నాటాలి**

**- కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



గోదావరిఖని, ఫిబ్రవరి 25: (ప్రజా కలం ప్రతినిధి)

పర్యాటకులను ఆకర్షించేలా కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్కును సందర్శించారు. కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను, వృక్ష సంపదను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. అర్బన్ ఫారెస్ట్ పార్కు సంబంధించిన గేట్ ఆర్చ్, వాకింగ్ ట్రాక్ పనులను పూర్తిచేయాలని అన్నారు. అర్బన్ ఫారెస్ట్ పార్క్ కు సందర్శకులు అధికంగా వచ్చే విధంగా ఏ పనులు చేపట్టాలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, అర్బన్ ఫారెస్ట్ పార్కును పర్యాటకులకు ఆకర్షణీయంగా తయారు చేయాలని అన్నారు. అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో మరింత గ్రీనరీ పెంచే విధంగా మొక్కలను నాటి వాటి సంరక్షణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అటవీ అధికారి శివయ్య, ఫారెస్ట్ రేంజ్ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి**

ప్రజాకలం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు లో మార్చి 8న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం ఇన్సూరెన్స్ కంపెనీ





ప్రతినిధులతో జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఏ.నీరజ, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ. సుచరిత కొత్తగూడెం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, ఇన్సూరెన్స్ కంపెనీకు సంబంధించి సీనియర్ న్యాయవాదులు గాదె రామచంద్ర రెడ్డి, రావి విజయ్ కుమార్, ఏ. రాంప్రసాదరావు, వి.నాగిరెడ్డి, అంబటి రమేష్, రాజమల్లు, పాల్గొన్నారు.

# తుంబురు దయాకర్ రెడ్డిని కలిసిన కూసుమంచి జర్నలిస్టులు

**- పలు సమస్యలపై వినతి పత్రం**

పాలేరు ఫిబ్రవరి 25( ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మంగళవారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, ని కూసుమంచి మండల వర్కింగ్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. గడిచిన ఇరువై ఏళ్ళ నుంచి చాలా మంది జర్నలిస్టులు తమ వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని, గతంలో పాలించిన ఏ ప్రభుత్వం కూడా మా సమస్యలను పరిష్కరించలేదని తెలిపారు. సమాచార శాఖ మంత్రిగా స్థానిక ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహిస్తున్న సంధర్భంగా జర్నలిస్టులతో అనేక సార్లు చర్చించిన మంత్రిగారు తమ సమస్యలను పరిష్కరిస్తారనే ప్రగాఢ విశ్వాసం ఉందని జర్నలిస్టులు అశాభావం వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన దయాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ కచ్చితంగా జర్నలిస్టులకు న్యాయం చేస్తామని, ఆ దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కూసుమంచి మండలం జర్నలిస్టులు పెండ్ర అంజయ్య, సారబుడ్ల గోవిందా రెడ్డి, కొండా శ్రీనివాస్ రావు, మాతంగి భార్గవ్, గరిణి నాగేశ్వరరావు, కొలికపొంగు సతీష్, ఇరుగు శ్రీనివాస్ రావు, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, పోశం నాగార్జున, భూక్యా రాజేష్, రాయబారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ మాసం ఉపవాస దీక్షలు

# శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### రంజాన్ మాసం ప్రశాంతంగా నిర్వహణకు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ లు.



ఖమ్మం, ఫిబ్రవరి 25( ప్రజా కలం న్యూస్ )

ప్రశాంత వాతావరణంలో పవిత్ర రంజాన్ మాసం నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో రంజాన్ మాసం ప్రశాంత వాతావరణం లో నిర్వహణకు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై పోలీస్ కమీషనర్ సునీల్ దత్, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచనలు జారీ చేస్తూ, రంజాన్ మాసం ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం ప్రతినిధులకు సూచించారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మసీదు దగ్గర త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాకు సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని, త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దని, రంజాన్ మాసం సందర్భంగా సమయానుకూలంగా నీటి సరఫరా చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మసీదుల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని, సాయంత్రం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మసీదు చుట్టు ప్రక్కల ఉన్న వీధిలైట్లు, హైమాస్ లైట్లు వెలగాలని, రంజాన్ పర్వదినం నాడు ఈద్గా వద్ద చెత్త తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ రంజాన్ మాసం నేపథ్యంలో పటిష్ట బందోబస్తు చేయడంతో పాటు, ఎక్కడా కూడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ శాఖ దృష్టికి తీసుకొని రావాలని, ప్రతి మసీదు పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీఓలు నరసింహారావు, ఎల్. రాజేందర్, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలి

**- టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు**

**- నీటి వనరుల వివరాలను రికార్డుల ప్రకారం పటిష్టంగా నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం, ఫిబ్రవరి 25( ప్రజా కలం న్యూస్)

మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. పై నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, టౌన్ ప్లానింగ్, సుడా, కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ప్రాసెస్ చేసి పరిష్కరించాలని, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల వద్ద అధికంగా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను 3 దశలలో స్క్రూటినీ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ భూములు, కోర్టు కేసులు, నీటి వనరుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. పరిధిలో లేకుండా క్లియర్ గా ఉన్న భూముల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ఆమోదించాలని తెలిపారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీకి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని అన్నారు. రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు వారి సిబ్బందికి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటిని కోసం ప్రతిరోజు లక్ష్యాలు నిర్దేశించాలని అన్నారు. అవసరమైన సిబ్బందిని డిప్యూట్ చేసుకుని లక్ష్యం పూర్తి చేయాలని తెలిపారు. మన దగ్గర ఉన్న సమయంలో పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటిని ఎలా పూర్తి చేయాలో పక్కా ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో 14 బృందాలు ఏర్పాటు చేయాలని, ప్రతి బృందానికి రోజుకు లక్ష్యాలు నిర్దేశించుకుని



పని చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. కు అవసరమైన మేర లాగిన్ లు రెవెన్యూ , నీటిపారుదల శాఖ వారీగా చేయాలని, అవసరమైన సిబ్బంది డిప్యూటేషన్ కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీ చేసే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో నీటి వనరుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. లో ఉండవద్దని అన్నారు. పట్టణంలో నాలాల ఆక్రమణ కాకుండా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిశీలించాలని, లేఅవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అప్రోచ్ రోడ్డు, ప్లాట్ల మధ్య రోడ్డు సరిగా ఉండే విధంగా చూడాలని అన్నారు. సమీక్ష లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో దరఖాస్తులను ఫాస్ట్ ట్రాక్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఆర్.ఐలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం, ఫిబ్రవరి 25( ప్రజా కలం న్యూస్)

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, మొత్తం 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు 9 సెక్టర్ అధికారులు, 28 ప్రిసైడింగ్ అధికారులు, 27 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 58 ఇతర పోలింగ్ సిబ్బంది, 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని అన్నారు. ఖమ్మం కలెక్టరేట్ లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు



చేశామని, బుధవారం ఇక్కడి నుండి ఎన్నికల విధుల సిబ్బంది పోలింగ్ సామాగ్రితో పాటు పోలింగ్ కేంద్రాలకు వెళతారని , ఎన్నికల తర్వాత పోలింగ్ కేంద్రాల నుంచి నేరుగా నల్గొండ లోని రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు చేరుకుంటాయని అన్నారు. 8 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది సామాగ్రిని తరలిస్తున్నామని, వీటి కోసం 8 ఆర్టీసీ బస్సులను సన్నద్ధం చేశామని అన్నారు. ఫిబ్రవరి 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ప్రతి ఓటర్ ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భద్రాద్రి గ్రంథాలయానికి దాతలు రెండు కూలర్ల వితరణ



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఫిబ్రవరి 25:

భద్రాచలం తాతగుడి సెంటర్లో ఉన్న శాఖా గ్రంథాలయంనకు భద్రాద్రి ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్ ఐటీసీ కాంట్రాక్టర్ మరియు హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు గ్రీన్ భద్రాద్రి వారు విద్యార్థులు , స్థానికులు లైబ్రరీ లో ప్రశాంతంగా గ్రంథ పఠన చేయుటకు మరియు వేసవి నీ దృష్టి లో ఉంచుకొని చల్లదనం కోసం రెండు కూలర్స్ చెరో ఒకటి వితరణ చేయటం జరిగినది. ఈ సందర్భ%శీ%గా గ్రంథ పాలకులు జాని మాట్లాడుతూ గ్రంథాలయం నకు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివి అడిగిన వెంటనే స్పందించిన పాకల దుర్గాప్రసాద్ కి గోళ్ల భూపతి రావు కి ధన్యవాదాలు తెలిపారు. వీరు చేస్తున్నా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని భద్రాద్రి వాసుల తరుపున విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో దాతలు లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ తనవంతుగా సేవా కార్యక్రమాలు చేయటం లో వున్న ఆనందం మరే ఇతర వాటిలో ఉండదని, పేదలను అనారోగ్యాలను మరియు నిరాశ్రయులను ఆదరించటం మా భాద్యతగా నిర్వహిస్తున్నామని భవిష్యత్తు లో ఇంకా ఈ గ్రంథాలయానికి కావలసిన సహయ సహకారాలు అందిస్తామని తెలియచేశారు. ఈ సమావేశానికి కృష్ణార్జున రావు, భూషణ్ రావు,కడాలి నాగరాజు, నాగేంద్ర ప్రసాద్, బిక్రు సుధాకర్( దుర్గా స్వీట్స్), విజయ గోపాల్ మరియు పుర ప్రముఖులు విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

# బాసవాగులో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ లేక వినియోగదారులు ఇబ్బంది

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఫిబ్రవరి 25:

అల్లూరి జిల్లా మండలంలోని రాంగోపాలపురం గ్రామపంచాయతీ ఇటీవలే బాసవాగంలో సుమారు 6నెలలకిందట నిర్మించిన బిఎస్ఎన్ఎల్ టవర్ ఇంతకీ దీని వల్ల లోపంమో తెలియని పరిస్థితి నెలలుగా సిగ్నల్ వస్తూపోతున్నాయి సిగ్నల్స్ లేకుండా ఉంటాయి ఎందుకంటే ఎక్కువగా బిఎస్ఎన్ఎల్ సీమ్ లు వాడుతున్నారు గతం లో ఎయిర్టెల్ జియో వాడేవారు బిఎస్ఎన్ఎల్ టవర్ దగ్గర్లోవేయడంతో సంతోషంతో అందరూ బిఎస్ఎన్ఎల్ గా మారారు.రాంగోపాల్ పురం పంచాయతీ పరిధిలోని 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రజలు సిగ్నల్స్ లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఆగచాట్లుపడుతున్నారు.బిఎస్ఎన్ఎల్ ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం. స్థానిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే తరచు బాసవాగులో బిఎస్ఎన్ఎల్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు ఖగోలు పడుతున్నారు. ఒకే సెల్లో ఎయిర్టెల్ బిఎస్ఎన్ఎల్ సిమ్ లో ఉన్న వినియోగదారులు నిర్బంధులు లేనప్పటికీ కేవలం బిఎస్ఎన్ఎల్ సిమ్ వినియోగిస్తున్న వినియోగదారులకు మాత్రం ఆగచాట్లు తప్ప రోజులకు పైగా బిఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం కలుగుతున్న అధికారులు ఎందుకు లక్ష్యంగా ఉండిపోతున్నారని వినియోగదారుడు ప్రశ్నిస్తున్నారు. బిఎస్ఎన్ఎల్ సేవలు మోరాయించడంతో అత్యవసర




సమాచారం బంధువులకు మిత్రులకు చేరవేసందుకు బిఎస్ఎన్ఎల్, ఎయిర్టెల్ వినియోగిస్తున్న వినియోగదారులపై ఆధారపడే వలసి వస్తుందని వినియోగదారుడు వాపోతున్నారు. ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ రీజినల్ డివిజన్ ఉన్నంత అధికారులు స్పందించి బిఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం కలగకుండా సరైన పరిష్కార మార్గం చూడాలని వినియోగదారులు పడుతున్న కష్టాలకు చేరాదించాలని రాంగోపాలపురంపరిసర ప్రాంతా ప్రజలు కోరుచున్నారు.

# ప్రశ్నించే గొంతు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థికె మా మద్దతు: వైసీపీ మండల అధ్యక్షులు తానికొండ వాసు



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఫిబ్రవరి 25:పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ పోటీలో లేనందున పిడిఎఫ్ తరపున పోటీలో ఉన్న డి.వి రాఘవులు కే మా మద్దతు తెలుపుతున్నట్టు వైసీపీ మండల అధ్యక్షుడు తానికొండ వాసు ప్రకటించారు. నందిగామ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు, వైసీపీ అభిమాన పట్టభద్రులు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డి వి రాఘవులు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, ఎన్నికలలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోడానికి కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ ఉన్నదని, ఇప్పటి వరకు ఆ దిశగా ప్రయత్నాలు చేయకుండా మరలా ఎమ్మెల్సీ ఎన్నికలకు మెగా డీఎస్సీ ముడి పెట్టడం నిరుద్యోగులను మరలా మోసం చేయడమే అన్నారు. మీరిచ్చిన హామీలు నెరవేర్చడానికి 164 మంది ఎమ్మెల్యేలు గెలిచినా సాధ్యపడడం లేదా అని ప్రశ్నించారు. నిజాయితీ, నిబద్ధతతో ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపి, ప్రజా సమస్యలు మండలిలో లేవనెత్తి వాటి పరిష్కారం కొరకు పాటుపడే పిడిఎఫ్ అభ్యర్థి డి వి రాఘవులు కి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తమ ఓటు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాకా కామేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి మంత్రిప్రగడ నరసింహ రావు, జేసీఎస్ ఇంచార్జి గోసు ప్రశాంత్, లక్ష్మణరావు, రాంబాల నాగేశ్వరావు, కొవ్వూరి రాంబాబు,శివబాబు, కృష్ణబాబు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గత పదేళ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రంథాలయాలు

### పెద్ద శంకరంపేట గ్రంథాలయానికి కావలసిన సౌకర్యాలను అందిస్తాం.. మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి..

మెదక్ జిల్లా, పెద్ద శంకరంపేట్, ఫిబ్రవరి 25 , ప్రజా కలం ప్రతినిధి. మంగళవారం పెద్ద శంకరంపేట గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి గ్రంథాలయం లోని సమస్యలను పాఠకులకు అడిగి తెలుసుకున్నారు.. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అవసర భవాని తోపాటు పాత్రికేయులతో నిర్వహించిన సమావేశంలో శంకరంపేట గ్రంథాలయానికి కాంపౌండ్ వాల్ గెట్ నిర్మాణం అతి త్వరలో పూర్తి చేస్తామని.. పాఠకులకు ఇబ్బంది కలగకుండా వాష్రూమ్ నిర్మాణంతో పాటు ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించి పాఠకులకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని అన్నారు.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాల ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని 57 వేల ఉద్యోగాలను వేసి నోటిఫికేషన్ లో భర్తీ చేశారని అన్నారు.. పోటీ పరీక్షల కోసం చదువుకునే విద్యార్థులకు పెద్ద శంకరంపేట గ్రంథాలయంలో కావలసిన పుస్తకాలు కొత్త ఫర్నిచర్ 15 రోజుల్లోగా అందిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాల అవుసుల భవాని.. నరసింహ చారి.. హరికిషన్ గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..





# యంఎల్సి ఓటర్లు అందరూ ఓటు ను వినియోగుంచుకోవాలి




ప్రజాకలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25

ఓటు కలిగిన ఉపాధ్యాయులు అందరూ 100% తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను మొత్తం 2022 మంది ఓటర్లు కాగా అందులో పురుషులు 1068 మంది మహిళలు 954 మంది ఉన్నారని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ 100% తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. 23 మండలాలకు గాను పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. రేపు కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల నందు ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి సామాగ్రిని తీసుకొని అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు, పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలోకి ఓటర్లను ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్ ద్వారా నిశితంగా పరిశీలించిన తర్వాతనే లోపలికి అనుమతించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం అత్యవసర వైద్య సహాయం అందించేందుకుగాను అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ అనంతరం అధికారులు పోలింగ్ సామాగ్రిని నిర్దేశిత పద్ధతి ప్రకారమే ప్యాకింగ్ చేసి నేరుగా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు చేరవేయాలి అన్నారు. నల్గొండ రిసెప్షన్ సెంటర్లో ఎవరికైతే డ్యూటీ వేసిన అధికారులు 27వ తారీకు ఉదయమే అక్కడికి చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు ఎవరిని అనుమతించరాదని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించటం. ఈ సమావేశంలో స్థానిక సంపటిష్టమైనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎలక్షన్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి అధికారి సుశీల్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరమాత్ముడైన పరమశివుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

**మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**



(నందిగామ ఫిబ్రవరి 25 ప్రజా కలం ప్రతినిధి) ఓం నమశ్శివాయ శివాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. అంతటి పరమ పవిత్రుడైన బోలా శంకరుడైన సర్వేశ్వరుడిని పూజించే పర్వదినమైన మహాశివరాత్రి సందర్భంగా ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ఉమ్మడి జిల్లాల ప్రజలకు మరియు నందిగామ మండల ప్రజలందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడిచి భక్తి భావాన్ని చాటుకున్నప్పుడే మానవ జన్మకు సుకృతం అన్నారు. త్రినేత్రుడైన పరమశివుని భక్తిశ్రద్ధలతో పూజించి ముక్కంటీశ్వరుని కరుణ కృపా కటాక్షం పొందాలని రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాతో శాంతి స్వభావంతో మెలగాలని ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు సిద్ధించేలా నీలకంఠేశ్వరుడు దీవించాలని వారు పరమశివుని వేడుకున్నారు.

## కాంగ్రెస్ ఆయంలో నందిగామలో నూతన మహిళా మండల భవన పనులు మొదలు



(నందిగామ ఫిబ్రవరి 25 ప్రజాకలం ప్రతినిధి)

నందిగామ మండల కేంద్రము. నందిగామ మండల ఎంపీటీసీలు చెంద్రపల్ రెడ్డి. కొమ్ము కృష్ణ ఇరువురు కలిసి మండల ఆడపడుచుల కష్టాలు చూడలేక కాంగ్రెస్ ప్రభుత్వ అయంలో నందిగామ హైస్కూల్ ప్రాంగణంలో నూతన మహిళా మండలి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మహిళా మండలి భవనము లేక మండల ప్రజలు చాలా ఇబ్బందులకు లోన్అవుతున్నారని ఇట్టి భవనాన్ని సరియైన సమయానికి పూర్తి చేసి మహిళలు ఎట్టి ఇబ్బందులు పడకుండా ఉండాలని కాంట్రాక్టర్ బుచ్చయ్యకు సూచించారు ఇట్టి భవన పనులు అతి తొందరలో పూర్తి చేయాలని ఆయనకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శివగల్లా సుమన్. బంద్రపు జంగయ్య.బొమ్మగల్ల నరసింహ. మండల పలు గ్రూపుల మహిళలు గ్రామ అధికారులు. తదితరులు పాల్గొన్నారు..

## నరసింహులగూడెం లిఫ్ట్ ఫేస్ 2 పనులు పూర్తి

పాలేరు ఫిబ్రవరి 25( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలంలోని పాలేరు రిజర్వాయర్ పరిధి నరసింహుల గూడెం లిఫ్ట్ ఫేస్ 2 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో పాటుగా మోటారు మరమ్మతుల



పనులను మంగళవారం పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ పరిశీలించారు.రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు నీటి పారుదల శాఖ డిఈ బాణాల రమేష్ రెడ్డి పర్యవేక్షణలో లిఫ్ట్ పునరుద్ధరణ పనుల్లో భాగంగా నూతన 500 కేవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను అమర్చారు.బుధవారం మధ్యాహ్నం సమయంలోగా సంబంధిత పనులను పూర్తి చేసి,మోటార్ లను ఆన్ చేసి నీటిని విడుదల చేయనున్నట్లు రమేష్ రెడ్డి రైతులకి తెలిపారు.లిఫ్ట్ ద్వారా నీరు విడుదలైతే ఆయకట్టు పరిధిలోని కూసుమంచి,జీళ్ళచెర్వు,చేగొమ్మ,కిష్టాపురం గ్రామాలకి లబ్ది చేకూరుతుంది.ఈ కార్యక్రమంలో డిఈ రత్నకుమారి,ఏఈ కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు సింగరేణి హాస్పిటల్ లో పిజియో థెరఫి సేవలు తిరిగి ప్రారంభం

ప్రజాకలం ప్రతినిధి మణుగూరు ఫిబ్రవరి 25

మణుగూరు ఏరియా సింగరేణి ప్రగతి కోసం కష్టించి పని చేసే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల అరోగ్య శ్రేయస్సు పట్ల స్థానిక జి యం దుర్గం




రామ చందర్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమైన అంశం అని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి.వేంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక సింగరేణి హాస్పిటల్ లో ఫిజియో థెరపీ సేవలు నిలుపుదల వల్ల ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులు ఆర్థికంగా నష్టపోతున్న తీరు తెన్నులను యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్లి ఫిజియో థెరపీ సేవలు తిరిగి పునరుద్ధరించాలని పలు రకాలుగా యాజమాన్యం కు టి బి జి కె యస్ విజ్ఞప్తి చేసింది. టి బి జి కె యస్ చేసిన విజ్ఞప్తి మేర యాజమాన్యం స్పందించింది..ఫిజియో థెరపీ సేవలు అందించడానికి ప్రత్యేక వైద్య సేవకుడిని నియమించి సేవలు ప్రారంభం చేయడం శుభ పరిణామమని తెలిపారు.. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి 12.30 నిమిషాల వరకు తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 5.30 నిమిషాల వరకు సింగరేణి వైద్యశాల పిజియో థెరపీ రూమ్ నందు వైద్య నిపుణుల సేవలు అందుబాటులో ఉండనున్నా దృష్ట్యా అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ యాజమాన్యం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు..కార్మిక వారి కుటుంబ సభ్యుల అరోగ్య పరిరక్షణ ను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక వైద్యనిపుణులు సేవలు అందుబాటులోకి తీసుకరావడానికి అదేశాలు ఇచ్చిన ఏరియా జి యం దుర్గం రామ చందర్ కు మరియు హాస్పిటల్ వైద్య అధికార బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన సదర్ శ్రీను

### - దేవదేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

(నందిగామ ఫిబ్రవరి 25 ప్రజా కలం ప్రతినిధి )

ఓం నమశ్శివాయ... అంతా శివమయం శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. అంతటి మహోన్నతమైన పరమేశ్వరుడికి ఇష్టమైన రోజు



మహాశివరాత్రి. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సర్వేశ్వరుడైన దేవదేవున్ని పూజించి శివుని కృపకు పాత్రులు కావాలని ప్రజల కష్ట నష్టాలు తొలగి సుఖశాంతులతో ఉండాలని నందిగామ మండల సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనివాస్ యాదవ్ ప్రజలందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడిచి భక్తి భావాన్ని అలవరచుకొని సమాజ సేవకు పాటుపడాలని మానవసేవే మాధవసేవ అని చాటుకున్నప్పుడే మానవ జన్మ సుకృతం అన్నారు. త్రికాల రుద్రుడైన వీరభద్రుడైన బోలా శంకరుడైన దేవదేవుని కరుణ కృపా కటాక్షం ప్రజలందరికీ ఉండాలని సమస్త ప్రజలు సుఖ సంతోషాలు శాంతి స్వభావంతో ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు సిద్ధించేలా ముక్కంటీశ్వరుడు సమస్త మానవాళిని దీవించాలని వారు పరమశివుని వేడుకున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఫిబ్రవరి 25, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి)

మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్లో మండల కేంద్రానికి చెందిన కాసర్ల (శ్రీ" శే. - వెంకటయ్య)- మంగమ్మ గార్ల పుత్రిక శైలజ- దినేష్ వివాహానికి హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు, సీనియర్ నాయకులు సునీల్ రావు, మైనారిటీ నాయకురాలు ఎండి సుల్తానా, మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు గారి మిత్రుడు స్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్, పోకల శంకర్, బొట్ల వెంకన్న, కనకరాజు, వంగ



సాయికృష్ణ, రంగు వెంకన్న, గురుగురాజు, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఘనంగా వీడ్కోలు సమావేశం

### విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మా విద్యార్థులు తమ కోర్సు పూర్తి చేసుకొని కళాశాల నుండి వెళ్ళిపోతున్నందుకు బాధగా ఉంది..........

### మా విద్యార్థులు ఎక్కడ ఉన్నా వారి జీవితం ఎంతో ఎదగాలని అభినందించిన కళాశాల చైర్మన్ ప్రవీణ్ కుమార్..........




యాదాద్రి భువనగిరి: ఫిబ్రవరి 25 ( ప్రజా కలం ప్రతినిధి )

విజ్ఞాన్ లో ఘనంగా వీడ్కోలు సమావేశం విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం స్థానిక వైయస్సార్ గార్డెన్లో అంగరంగ వైభవంగా జరిగింది.




ఈ కార్యక్రమంలో జూనియర్ విద్యార్థులు మరియు సీనియర్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వీడ్కోలు జరుపుకున్నారు. ఈ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ వైస్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ కరస్పాండెంట్ మల్లికార్జున్, ప్రిన్సిపల్ బర్ల బిక్షం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ కోర్సు పూర్తి చేసుకొని కళాశాల నుండి వెళ్ళిపోతున్నందుకు చాలా బాధగా ఉందని, వారు ఎక్కడ ఉన్నా వారి జీవితంలో అన్నివేళలా అభివృద్ధి చెందాలని, కోర్సు పూర్తయిన వారికి జాబ్ మేళా నిర్వహించి ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా చూసుకునే బాధ్యత నా మీద ఉందని అది ఖచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు. వైస్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ టెక్నాలజీ ఒకేషనల్ కోర్స్ పూర్తయిన విద్యార్థులు పాలిటెక్నిక్ కోర్సు లో డైరెక్ట్ గా రెండవ సంవత్సరంలో చేరవచ్చునని మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ కేవలం రెండు సంవత్సరాల లోనే పూర్తి చేయవచ్చని అన్నారు. ఒకేషనల్ ఎం ఎల్ టి విద్యార్థులు ఎప్ సెట్ ద్వారా ఇంజనీరింగ్ లో చేరవచ్చునని, ఎం పి హెచ్ డబ్ల్యు విద్యార్థులు బ్రిడ్జి కోర్స్ ద్వారా డిప్లమా ఇన్ ఫార్మసీ ఎప్ సెట్ ద్వారా ఫార్మసీలో అడ్మిషన్ పొందవచ్చునని, బీటెక్ లో ఫార్మాసిటికల్ ఇంజనీరింగ్ , బీటెక్ బయోటెక్నాలజీ మరియు ఇటు డిగ్రీ, బిఎస్సి అటు పారామెడికల్ కోర్సుల నందు అడ్మిషన్ పొందవచ్చునని మరియు ఉద్యోగం చేయాలి అనుకునేవారు డైరెక్ట్ గా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. కరస్పాండెంట్ మల్లికార్జున్ మాట్లాడుతూ క్రమశిక్షణ ఉన్నప్పుడు మాత్రమే మన భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ప్రిన్సిపల్ బర్ల బిక్షం మాట్లాడుతూ విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి కూడా ప్రథమ స్థానంలో ఉంటారని జిల్లా రాష్ట్రస్థాయి ర్యాంకులు ఒక్క మా విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలని సాధిస్తుందని గర్వంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ మల్లికార్జున్ ప్రిన్సిపల్ బర్ల బిక్షం,అధ్యాపకులు నరసింహ, నరేందర్, రాజు, వెంకటేష్, పూర్వ విద్యార్థులు ఆదిత్య , గణేష్ హత్య అనే నూతన సినీ హీరో మరియు ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్ట శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. తనంతరం శ్రీ విజ్ఞాన్ ఒకేషనల్ ఒకేషనల్ జూనియర్ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులు అధ్యాపకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారికి సన్మానం చేసి కేక్ కట్ చేయించి, విజ్ఞన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు శ్రీవాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు, కృషి ఐటిఐ ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు, శుభాకాంక్షలు తెలియజేసినారు.



## ఘనంగా బేబి సైనిక్ స్కూల్ వార్షికోత్సవం..

హనుమకొండ ఫిబ్రవరి 25 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ గోపాలపూర్ రోడ్ శివాని విద్యాసంస్థల్లో ఒకటైన బేబీ



సైనిక్ హైస్కూల్ పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాన్ని కరస్పాండెంట్ తాళ్ళపెల్లి స్వామి గౌడ్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ వేషధారణల్లో ముస్తాబై పాల్గొని ఆకట్టుకున్నారు.సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా విద్యార్థుల చేత పలు నృత్య ప్రదర్శనలు,నాటక ప్రదర్శనలు జరిగాయి.అంతకు ముందే నిర్వహించిన క్విజ్,ముగ్గుల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు,ప్రశంసాపత్రాలు అందించారు.చివరగా పాఠశాల కరెస్పాండెంట్ స్వామి గౌడ్ మాట్లాడుతూ శివాని విద్యాసంస్థలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని,రేపటి పౌరులను తయారు చేస్తున్నాయని,విద్యతో పాటు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నాయన్నారు.విద్యార్థులను అభినందించారు.ప్రధానోపాధ్యాయురాలు సల్మ తబస్సుమ్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జి.రవీందర్,జి.సురేందర్ రెడ్డి, చంద్రమోహన్,రాజు,రమేష్, మురళీధర్,సురేష్,సంతోష్ రెడ్డి,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,బోధన-బోధనేతరసిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా గోనెల రవీందర్



వరంగల్ ఫిబ్రవరి 25 ప్రజా కలం ప్రతినిధి వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ నూతన అధ్యక్షునిగా గోనెల రవీందర్,ప్రధాన కార్యదర్శిగా బూరెల సత్యనారాయణ, కోశాధికారిగా ఇరుకు కోటేశ్వరరావు ఎన్నికయ్యారు.ఈ నూతన పాలకవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్లర్స్ లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## తల నీలాల కుంభకోణంపై విచారణ జరపాలి

### అన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్..

ఫిబ్రవరి 25, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి)

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ యాకూబ్ షా వలి బాబా దర్గా లో అన్ని వర్గాలకు చెందిన భక్తులు తమ కోరికలు తీర్చాలని ఉ



ద్దేశంతోనే తలనీలాలు సమర్పిస్తే భక్తులు సమర్పించిన తలనీలాలను దర్గా అధికారులు కొంతమంది దళారులతో కుమ్మక్కై తలనీలాలను అమ్మిన వారిపై, కొన్న వారిపై, సంబంధిత అధికారులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, వారి దోపిడీ చేసిన ప్రతి రూపాయిని వాక్ఫ్ బోర్డుకు తిరిగి చెల్లించాలని మంగళవారం అన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన అన్నారం షరీఫ్ యాకోబు షావలి దర్గకు రాష్ట్రవ్యాప్తంగా కులాలకు మతాలకు అతీతంగా భక్తులు వచ్చి వారి మొక్కుకున్న కోరికలు నెరవేర్చాలనే ఉద్దేశంతో భక్తులు తలనీలాలు సమర్పించడంతో భక్తులు సమర్పించిన తలనీలాలను ప్రభుత్వ నిబంధన ప్రకారం టెండర్ వేసి తలనీలాలను వేలంపాట ద్వారా అమ్మవలసిన దర్గా అధికారులు విధులు నిర్వహిస్తూ దళారులతో కుమ్మక్కై జిల్లా అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే దర్గా అధికారులు దళారులతో కుమ్మక్కై 60 లక్షల రూపాయలను కాజేసిన వారిని ఈ ఆక్రమణకు పాల్పడిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడని పార్టీ పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆ వ్యక్తికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు.

## యువత సేవ దృక్పథం అలవర్చుకోవాలి.

ఫిబ్రవరి 25, ప్రజాకలం ప్రతినిధి. ( వరంగల్/ పర్వతగిరి)

యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎడ్యుకేట్ ఏ జనరేషన్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు GWMC మాజీ కార్పొరేటర్ బోడ డిన్నా అన్నారు. ఈరోజు పర్వతగిరి మండల కేంద్రం లో సామాజిక కార్యకర్త గారే జయరాజ్ ఆద్వర్యంలో యువతకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సామాజిక సేవ కార్యక్రమాలలో ముందుండాలని మరి ముఖ్యంగా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు చదువు విషయంలో సహాయం అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలో విద్యార్థుల కొరకు నిర్వహించబోయే పలు కార్యక్రమాల గురించి చర్చించి సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో దబ్బేట యలాద్రి, జంగిలీ యాకయ్య, జెరిపోతుల వంశీకృష్ణ, సురేందర్,తేజ, ఠాగూర్, ప్రదీప్, కలాం తదితరులు పాల్గోన్నారు.





# మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా పావని..

**- 18వ వార్షిక మహాసభలో నూతన కార్యవర్గం ఎంపిక**

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 25 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా రేపల్లెవాడ గ్రామ సంఘం అధ్యక్షురాలు పావని ఎన్నికయ్యారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన 18వ మహిళా సమాఖ్య వార్షిక సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ వివరాలు ఇలా ఉన్నాయి. కార్యదర్శిగా జ్యోతి (మత్మల్ గ్రామ సంఘం), కోశాధికారిగా అనిత (హాజీపూర్ గ్రామ సంఘం) నుండి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీపీఎం బ్యాంకు లింకేజీ రవీందర్ రావ్, ఎన్నికల అధికారి, ఏపీఎం నిజాంసాగర్ రామ్ నారాయణ గౌడ్, ఏపీఎం ప్రసన్న రాణి, సీసీ లు పోచవ్వ, గోపాల్, శ్రీను, రవి, సంధ్య, సావిత్రి, అకౌంటెంట్ మహేష్, మండలం లోని 28 గ్రామ సంఘాల నుండి అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

# శివరాత్రికి ముస్తాబైన అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం

గజ్వేల్:25 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )



గజ్వేల్ పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం శివరాత్రి వేడుకలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు విద్యుత్ దీపాల వెలుగులో దీదీప్యమానంగా వెలుగుతోంది మంగళవారం ఆలయ పూజారి నిరంజన్ శర్మ, ఆలయ అధ్యక్షులు జగ్గయ్య గారి శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ శివపార్వతుల అనుగ్రహంతో అందరూ బాగుండాలని శివరాత్రి రోజున శివుడికి అభిషేకం చేస్తే పుణ్యం లభిస్తుందని శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో శివరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని శివరాత్రి రోజున అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు



# అనారోగ్యంతో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ మృతితో రోడ్డున పడ్డ కుటుంబం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 25.

గత కొంతకాలంగా రాంసాగర్ ఫీల్డ్ అసిస్టెంట్ రామొల్ల శ్రీనివాస్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఒకవైపు పేదరికం ఒకవైపు అనారోగ్య సమస్యలతోనే కుటుంబ బాధ్యతలు నెట్టుకొస్తున్నాడు. ఆరోగ్యం క్షీణించగానే ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలి. మళ్లీ ఆరోగ్యం కొద్దిగా మెరుగవగానే ఫీల్డ్ అసిస్టెంట్ విధులకు హాజరు కావాలి. ఇలా కాలం గడుపుతూ వస్తున్నాడు. పేద కుటుంబం కావడంతో ఆ మహమ్మారి క్యాన్సర్ వ్యాధిని పూర్తిగా నిర్మూలించలేకపోయాడు. ఇటీవల ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో సోమవారం సాయంత్రం శ్రీనివాస్ మృతి చెందాడు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో శ్రీనివాస్ అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి. గ్రామస్తులు చందాలు వసూలు చేసి అంతక్రియలు మంగళవారం నిర్వహించారు. ఇదిలా ఉండగా ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో శ్రీనివాస్ మృతి చెందాడని ఎంపీడీవో బాలయ్య కార్యాలయ సిబ్బందితో కలిసి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి, 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి మండల కమిటీతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి, 8 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులకు భరోసాని ఇచ్చారు. గత ఏడాది క్రితమే శ్రీనివాస్ సోదరుడు మృతి చెందాడు. ఇద్దరు అన్నదమ్ములు ఏడాది కాలంలోనే మృతి చెందడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. అలాగే శ్రీనివాస్ తండ్రి కూడా గతంలోనే మృతి చెందాడు. వీరి కుటుంబంలోనే మగదిక్కు లేకుండా పోయింది. శ్రీనివాస్ కు భార్య సుజాత కూతురు శ్రీవల్లిక (11), కుమారుడు నిశాంత్ (7) ఉన్నారు. పిల్లల భవిష్యత్తు అంధకారమైందని గ్రామస్తులు బోరున విలపిస్తున్నారు. మానవతా దృక్పథంతో ఈ పిల్లలకు ఇంకా ఏవరైనా సహాయం చేయాలనుకునే దాతలు 8019767411. ఈ మొబైల్ నెంబర్ కు ఫోన్ పే కానీ గూగుల్ పే కానీ స్వయంగానైనా సహాయం చేయగలరని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో రాములు, టిఏ రవి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, ఉపాధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింలు, రాజు, గజ్వేల్ రామచంద్రం, పుర్ర నర్సింలు, ప్రశాంత్, శ్రీనివాస్, మన్నే గణేష్, నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు ఇతర కమ్యూనిటీ కి పోటీ కాదు. బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్

## సికింద్రాబాద్ లో చేపట్టి కుల గణన సర్వే పరిశీలన




సికింద్రాబాద్: ఫిబ్రవరి 25 ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ బౌద్ధనగర్, సీతాఫల్ మండి డివిజన్లల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇంచార్జీ ఆదం సంతోష్ కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ని స్థానికుల ఇండ్లకు వెళ్ళి కులగణన సర్వే పై ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెనకబడిన తరగతుల చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ బీసీలు ఇతర కమ్యూనిటీ వారికి పోటీ కాదని, అన్ని కులాల వారీగా న్యాయంగా వారి, వారికి రిజర్వేషన్లు వస్తాయన్నారు. కులగణన సర్వేకు అందుబాటు లో లేనివారు 040 21111111 నెంబర్ కు ఫోన్ చేసి తమ వివరాలు తెలపవచ్చని నిరంజన్ పేర్కొన్నారు. ఈఅవకాశాన్ని ప్రతి ఒక్కరువినియోగించుకోవాలని కోరారు. కులగణన సర్వే కానీ ఇంటికి ఏమ్యునరేటర్లను పంపి సర్వే చేయించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ బీసీ లు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా కులగణన సర్వే లో పాల్గొనాలని, దీనివలన బీసీలకు న్యాయబద్ధంగా దక్కే రిజర్వేషన్లు వస్తాయని సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇంచార్జీ ఆదం సంతోష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ మాజీ ఉపాధ్యక్షుడు ఆదం సృజన్ కుమార్,జలంధర్ రెడ్డి,షకిల్ ఖాన్,బౌద్ధనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనిల్ కుమార్,నాయకులు లడ్డు, ప్రతాప్,చక్రధర్,బబ్లూ,శేఖర్,శోభ, రాధ, కల్పన,కిరణ్,మహేశ్, ప్రేమ్, బాలరాజ్, బ్రహ్మాజీ,రమేశ్, జనార్ధన్, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకశక్తి పెంపు




మల్కాజిగిరి,ఫిబ్రవరి25(ప్రజా కలం ప్రతినిధి) విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థులలో సృజనా త్మకశక్తి పెరుగుతుందని డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త ఉదయ్ కుమార్ అన్నారు.తార్నాక నారాయణ పాఠశాలలో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. సైన్స్, గణితం, పర్యావరణం, పరిసరాల విజ్ఞానానికి సంబంధించి విద్యార్థులు తయారు చేసిన నమూనాలు ప్రదర్శిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయ్ కుమార్ హాజర య్యారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలు పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఏ అంశంలోనైనా ప్రయోగాత్మకంగా అధ్యయనం చేయడం నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకొనేందుకు ఇలాం టి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల భవిష్యత్‌లో దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిఏం గోపాల్ రెడ్డి, ఏజీఎం బాల పరమేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి,పట్టుదలతో జీవితంలో ఉన్నతస్థా యికి ఎదగాలన్నారు. అంతరిక్షంలో ఉన్న గ్రహాల ద్వారా ఎలాంటి ఉపయో గాలు తెలుసుకునే విధంగా చేసిన నమూనాలు చూపరులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్,హై స్కూల్ ఆర్ అండ్ డి మనోహర్ రెడ్డి, మహేశ్వరి,మీనా,హై స్కూల్ కోఆర్డినేటర్ ఆజాద్,ఈ ఛాన్స్ కోఆర్డినేటర్ లక్ష్మీ భవాని, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నూర్, హై స్కూల్ ఏడి సురేష్,సరిత, ఏఓ మహేందర్,నరేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపం

**సిసిఐ కొనుగోళ్లపై సిబిఐ విచారణ జరపాలి**

**బిజెపి కేంద్రమంత్రులు,ఎమ్మెల్యే,ఎంపీలు ఏం చేస్తున్నారు?**

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.**




సిర్పూర్ ఆసిఫాబాద్. : కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపమైందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులు చెప్పలేని బాధలు అనుభవిస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాహెర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఈ రోజు సిర్పూర్ కాటన్ మిల్లు వద్ద పత్తి రైతులను కలిసి,పత్తి మిల్లుల యాజమాన్యాలను కలిసి అక్కడి పరిస్థితులు,రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ,సిసిఐ కొనుగోలు ఆపడం వల్ల రైతులు నష్టపోయారని,సాంకేతిక లోపాలని చెబుతూ,ప్రైవేట్ దళారులకు లాభం చేకూర్చే కుట్ర చేశారని ఆరోపించారు.సిసిఐ సాంకేతిక లోపాలు అని చెప్పడం అనుమానంగా ఉందన్నారు.అందుకే సిసిఐ కొనుగోళ్లపై సిబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.తేమ,క్వాలిటీ వంటి నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ,15 రోజులపాటు రోడ్లపై పడిగాపులు కాసేలా చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. సిసిఐ కొనుగోలు చేయకపోవడం వల్ల క్వింటాల్ కు 7421 రూపాయల బదులు, దళారులు 6500 రూ.లకు క్వింటాల్ చొప్పున కొని రైతులకు అన్యాయం చేశారని తెలిపారు. రైతులకు ఈ నష్టపరిహారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పత్తి కొనుగోలుకు సంబంధించి సిసిఐతో గానీ,కేంద్రప్రభుత్వంతో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. వ్యవసాయశాఖ మంత్రి రైతులను ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు బిజెపి కేంద్ర మంత్రులు,8 మంది ఎంపిలు,స్థానిక సిర్పూర్ ఎమ్మెల్యే కూడా ఎందుకు రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని నిలదీశారు. కేంద్ర వ్యవసాయమంత్రితో మాట్లాడి, సిసిఐ మార్చి 15 వరకు పత్తి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో,ముఖ్యంగా సిర్పూర్ నియోజకవర్గం పత్తి పంటకు పేరుగాంచిందన్నారు. కేసిఆర్ ప్రభుత్వంలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు లోనుకాలేదని గుర్తుచేశారు.రైతులు పులులు,అడవి పందులు,ఎరువులు,మందులు వంటి అనేక సమస్యలు అధిగమించి పంట పండిస్తే,ప్రైవేట్ వాల్లకు అమ్ముకునే దుస్థితి ఏర్పడిందన్నారు.సమయానికి రైతుబంధు ఇచ్చి పెట్టుబడి సాయం చేసేవారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత,రైతు భరోసా,రైతు రుణమాఫీ, కౌలు రైతులకు 15000,రైతు కూలీలకు 12000 ఇస్తామని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని,మార్చి 15 వరకు సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేయకుంటే రైతులందరం కలిసి జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు లెండుగురె శ్యాంరావు,షేక్ చాంద్,కాశపాక రాజు,రాజేష్,అస్లాం,పత్తిరైతులు తదితరులు పాల్గొన్నారు.



# క్యూరియసిటీ కార్నివల్ నీ ప్రారంభించిన ఉప్పల

ఎల్బీ.నగర్, ఫిబ్రవరి25(ప్రజా కలం )

సైన్స్ ఫేర్ ద్వారా విద్యార్థుల నైపుణ్యం వెలికతీసేందుకు దోహద పడుతుంది అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ,అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.మంగళ వారం కాకతీయ హై స్కూల్ కాకతీయ కాలనీ ఎల్బీ.నగర్ లో నిర్వహించిన క్యూరియసిటీ కార్నివల్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త.ఈ సందర్భగా విద్యార్థులు కుంభ మేళా , రామాలయం సైన్స్ , మతమేటిక్స్ మెదలైన అంశాల్లో వారు ప్రాజెక్ట్ లను చేయడం జరిగింది.సైన్స్ ఫేర్ ద్వారా విద్యార్థుల ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగోజ్ గూడ కార్పొరేటర్ దర్పల్లీ రాజశేఖర్ రెడ్డి, ఉమ రెడ్డి, కాకతీయ హై స్కూల్ ప్రిన్సిపాల్ సుచిత్ర రెడ్డి, కిషోర్, స్కూల్ స్టాఫ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కూడవెల్లి వాగులో పడి వ్యక్తి మృతి

**-మర్కూక్ ఎస్ఐ దామోదర్**

గజ్వేల్ నియోజకవర్గం:25 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం మర్కూక్ మండలం నర్సన్నపేట శివారులో గల కూడవెల్లి వాగులో పడి మంగళవారం రోజు హైదరాబాదుకు చెందిన వ్యక్తి




మృతి చెందడం జరిగింది.ఈ సందర్భంగా కేసు నమోదు చేసి మర్కూక్ ఎస్ఐ దామోదర్ కేసు వివరాలు తెలియపరుస్తూ గజ ఈతగాళ్లు,ఫైర్ సిబ్బంది సహాయంతో మృతుని శవాన్ని బయటకు తీశారని హైదరాబాద్ ఈసీఐఎల్ కు చెందిన బొంత అంజయ్య(40) తండ్రి బక్కయ్య వడ్డెర కులానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.మృతుడు మలమూత్ర విసర్జనకి వెళ్లి కాలుజారి కూడవెల్లి వాగులో పడి మరణించడం జరిగిందని తెలిపారు.మృతుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మృతునికి భార్య ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారు.మృతుడు వారి బంధువులతో కలిసి ఎలక్ట్రిక్ పోల్స్ కి గుంతలు చేసే పని నిమిత్తం నరసన్నపేటకి వచ్చాడని తెలిపారు.



# తండ్రి ఆస్తి కోసం పథకం ప్రకారం దొంగతనం...

**70 తులాల బంగారం, 1.5 లక్షల నగదు స్వాధీనం..**

**24 గంటల్లో కేసును చేదించిన పోలీసులు...**

హుజురాబాద్ : హుజురాబాద్ లోని ప్రతాపవాడకు చెందిన ప్రతాప రాఘవరెడ్డి ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి దొంగలు ఇంట్లోకి చొరబడి 70 తులాల బంగారంతో పాటు ఏడు లక్షలు నగదు దోచుకెళ్లిన విషయం విధితమే. ఈ భారీ దొంగతనంలో పోలీస్ విచారణలో నివ్వరపోయే నిజాలు బయటపడ్డాయి. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ జి మాట్లాడుతూ... కన్న కొడుకే తండ్రి ఆస్తి కోసం పథకం ప్రకారం దొంగతనం చేయించాడని పోలీస్ విచారణలో తేలిందని అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాఘవరెడ్డికి ఇద్దరు కుమారులు ఉన్నారని వారిలో పెద్ద కుమారుడు నాగరాజు, అతని భార్యశాలిని కలిసి తండ్రి వద్ద ఉన్న బంగారు నగలు, నగదు కాజేసేందుకే కుట్ర పన్ని తాను నిర్వహించే హోటల్లో పనిచేసే అమీర్ సాయం కోరాడు.

అమీర్ కూడా అంగీకరించడంతో ఒక పథకాన్ని అమలు చేయాలనుకున్నారు. అమీర్ కు బంధువైన వరంగల్ జిల్లా మల్కాపూర్ కు చెందిన సమీర్ ని ఈ దొంగతనం చేయాలని కోరడంతో సమీర్ కూడా సరే అని చెప్పి సమీర్ స్నేహితులైన మున్నా, కృష్ణ లను కలుపుకొని ఒప్పందం కుదుర్చుకున్నాడు . ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో నాగరాజు నిర్వహించే హోటల్ కి సమీర్, మున్నా, కృష్ణ కలుసుకున్నారు. హోటల్లోనే దొంగతనం గురించి చర్చించుకుని సుపారి మాట్లాడుకున్నారు. అదే సమయంలో మద్యం తాగేందుకు నాగరాజు అమీర్ కు డబ్బులు మద్యం తీసుకురమ్మని చెప్పగా అమీర్ వెళ్లి తీసుకువచ్చాడు. మద్యం తాగిన అనంతరం పథకం ప్రకారమే ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో నాగరాజు ఉండే ఇంటిపైకి నలుగురు చేరుకున్నారు.

తనపై ఎలాంటి అనుమానం రాకూడదని నాగరాజు కూడా తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంట్లో పడుకున్నాడు. అంతా నిద్రిస్తున్న సమయంలో మరికొంత మద్యం కావాలని చెప్పడంతో అమీర్ మద్యం తీసుకువచ్చేందుకు బయటకు వెళున్న సమయంలో ముందుగానే అనుకున్న విధంగా రాఘవ రెడ్డి ఇంటి ముందు ఉన్న మోటార్ ఆన్ చేసి వెళ్ళాడు. మోటర్ ఆఫ్ చేయడానికి రాఘవరెడ్డి ఇంట్లో నుంచి ఎవరైనా బయటకు వస్తే దాడికి పాల్పడవచ్చని పన్నాగం పన్నారు. వారు ఊహించినట్లే రాఘవరెడ్డి ఇంట్లో నుంచి వారి సతీమణి మోటర్ ఆఫ్ చేయడానికి తలుపు తీసి బయటకు వచ్చింది. అక్కడే మాటు వేసి ఉన్న ముగ్గురు దుండగులు వెంటనే ఆమెపై దాడి చేసి ఇంట్లోకి చొరబడ్డారు. రాఘవ రెడ్డి తో పాటు భార్య వినోద వారి కూతురు మానసలపై దాడి చేశారు. రాఘవరెడ్డి, వినోదలపై కత్తులతో దాడి చేసి వారి వద్ద ఉన్న 70 తులాల బంగారం తో పాటు లక్ష 50 వేల రూపాయల నగదు పట్టుకొని పారిపోయారు.

# సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 25: రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తన ఛాంబర్ లో మంగళవారం జిల్లా అధికారులతో సమావేశమై, రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష జరిపారు. ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ కి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్ కు సూచించారు. ఆయా జలాశయాలు, చెరువులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, ఎన్ని రోజుల వరకు తాగునీటి సరఫరా కోసం అవి సరిపోతాయి తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాలతో పాటు, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలకు రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ బస్వారెడ్డి, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా మైనారిటీ అధికారిణి కృష్ణవేణి, కార్మికశాఖ అధికారి యోహాన్, ఏ.సీ.పీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 25:

ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ విధులు కేటాయించబడిన ఉద్యోగులు ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సీ హాల్ లో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.

ఈ మేరకు కలెక్టర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలన జరిపారు. ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పక్కాగా వ్యవహరించాలని పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు.

పోస్టల్ బ్యాలెట్ కోసం 255 మంది దరఖాస్తు చేసుకోగా, ఉదయం 11 గంటల సమయానికి ఎంతమంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి పారదర్శకంగా, గోప్యతను పాటిస్తూ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా, కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగింది.




# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి మంద జ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## - మోర్తాడ్ మండల అధ్యక్షుడు ఉమేష్ మహారాజ్




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 25: మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మంద జ్యోతి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులైన విద్యావంతులు ఉద్యోగులు మేధావులను డి.ఎస్.పి మోర్తాడ్ మండల అధ్యక్షుడు ఉమేష్ మహారాజ్ కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి, పట్టభద్రులైన నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగి వారికి ఉపాధి అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వాన్ని ప్రశ్నించి పోరాడేతత్వం ఉన్న ఉన్నత విద్యావంతురాలైన అభ్యర్థిగా మంద జ్యోతి ఎన్నికల బరిలో నిలిచారని కావున పట్టభద్రులు సీరియల్ నెంబర్.09లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసనమండలికి పంపించినప్పుడు మాత్రమే మనకి న్యాయం జరుగుతుందని అన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడడానికి కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై వారి అభ్యర్థులను కోట్ల రూపాయల పెట్టుబడితో ఎన్నికల బరిలో నిలిపాయని, విద్యావంతులైనటువంటి నిరుద్యోగుల ఓట్లని కొనుగోలు చేసి మోసగించడానికి సిద్ధపడిన కార్పొరేట్ అభ్యర్థులను ఓడించడానికి పట్టభద్రులు తమ చేతిలో ఉన్న బలమైన ఆయుధం ఓటుతోనే బుద్ధి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటేటి గంగాధర్,బోడ శంకర్,రాము, గద్దల సాయన్న,సింగారం నర్సయ్య, ఇందూర్ రాజు,దోమకొండ రాజు, సాగర్ డిఎస్పి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## అంబేడ్కర్, భగత్ సింగ్ పోటోలను తీసివేసిన డిల్లీ సీఎం ఖబడ్దార్ !

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 25:



ఇటీవల, దేశ రాజధాని డిల్లీ అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, పోరాట యోధులు షహిద్ భగత్ సింగ్ ల చిత్ర పటాలు తొలగించిన డిల్లీ రాష్ట్ర సీఎం రేఖ గుప్తా ఖబడ్దార్ అంటూ నిజమాబాద్ జిల్లా అంబేడ్కర్ వాదులు భగ్గుమన్నారు. మంగళవారం మధ్యాహ్నం మోర్తాడ్ మండలంలోని దళిత సంక్షేమ సంఘం (డి.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో పూలే విగ్రహం వద్ద నిరసన నిర్వహించారు. అయితే ప్రపంచంలో అతి పెద్ద రాజ్యాంగం రసించిన నిర్మాత అంబేడ్కర్ విగ్రహాలు ప్రపంచ దేశాలు పెట్టుకుంటున్న తరుణంలో డిల్లీ గడ్డపై ఆయన పోటో తొలగింపు మహా దారుణం. అసెంబ్లిలో ఆ మహనీయుల ప్రతిమలను ప్రతి గవర్నమెంట్ ఆఫీసులో ఆమ్ ఆద్మీ పార్టీ పెడితే అట్టి ఫోటోలను బీజేపీ ఎందుకు తొలగించారని, తెలంగాణ బీజేపీ నాయకులు జవాబు ఇవ్వాలని కోరారు. వారి ఫోటోలను యథాస్థానంలో తిరిగి పెట్టాలని ఈ సందర్భంగా డి.ఎస్.ఎస్ మండల అధ్యక్షులు మల్లూరి రాజారాం, ప్రధాన కార్యదర్శి జంబావా చమార్ డిమాండ్ చేశారు. ఈ నిరసనలో డాక్టర్ అంబేడ్కర్ యువజన సంఘం మోర్తాడ్ మండల అధ్యక్షులు అంగులి మాలజీ, మామిడి రాజేందర్, బండి సాగర్ పాల్గొన్నారు.

# నలంద లో ఘనంగా "మాత్ర,పిత్ర పాద పూజోత్సవం "



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 25: ఆర్మూర్ పట్టణ పరిధిలో ని మామిడిపల్లి లో గల నలంద హై స్కూల్ లో మంగళవారం 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మాతృ, పితృ పాద పూజోత్సవం ఘనంగా జరిపారు.పూజ కార్యక్రమం కారెస్పాండంట్ ప్రసాద్ సార్ చేసి కార్యక్రమం ప్రారంభించారు పిల్లలు ఉపన్యాసాలు, నృత్యాలు, చూపారులను ఆకర్శించినయి విద్యార్థులకు మోటివేషన్ స్పీకర్ అయినటువంటి కోటగిరి గంగప్రసాద్ గారిచే హై స్కూల్ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తనదైన శైలిలో విద్యార్థులు జీవితంలో ఎదగాలన్న వారి యొక్క ఎదుగుదలకు తల్లిదండ్రుల సహకారం ఎలా ఉండాలని దానిపైన అవగాహన కల్పించారు. విద్యార్థుల చదువు విషయంలో వారి తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంటదని వారిని ఎప్పటికప్పుడు గైడ్ చేస్తూ వారి యొక్క ఏకాగ్రతను టీవీ సెల్ ఫోన్ల పైన కాకుండా చదువు పైన ఉండే విధంగా చూడాలన్నది తల్లిదండ్రుల బాధ్యతా అని మోటివేషన్ స్పీకర్ గంగ ప్రసాద్ తల్లిదండ్రులకు వివరించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో భయం ను తొలిగించి 10%ఈూూ% ఎలా సాధించాలో తెలిపారు, పాఠ్యపుస్తకం ద్వారానే ఎక్కువ మార్కులు పొందవచ్చు అని చాలా ఉదాహరణలు ద్వారా తెలియజేసారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యమని దాని ద్వారానే అన్ని సాధించవచ్చు అని తెలిపారు ప్రతి విద్యార్థి పైన శ్రద్ధ ఉంచి ఒక్కొక్కరి గూర్చి వివరించి చెప్పారు. అలాగే ఈ రోజు నిర్వహించే మాతృ, పితృ పాద పూజోత్సవం గూర్చి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న తల్లిదండ్రులకు పాద పూజోత్సవం చేసి ఆశీర్వాదం పొందడం 2007 లో ప్రారంభమైందాని, భారతదేశం లో మన సంస్కృతి ని తెలియజేస్తుందాని 2007 లో అహ్మదాబాద్ గురుకులంలో సంత్ ఆశరాంజీ జరిపి, వారి సూచన మేరకు 2012 లో చత్తిస్ గాడ్ అధికారికంగా జరపడం తో 2013 నుంచి అన్ని పాఠశాల మరియు కళాశాలలో ప్రతి సంవత్సరం అన్ని మాతలకు అనుగుణంగా జరుపుకొంటున్నారాని, పిల్లలకు కుటుంబం పట్ల గౌరవం విధేయత, వినయం మరియు విలువలు కార్యక్రమం ద్వారా పెంపొందించడం జరుగుతుంది. తర్వాత మాతృ పితృ పాదపూజ స్వామి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థుల చేత వారి తల్లిదండ్రులకు పాదపూజోత్సవం నిర్వహించారు ముందుగా ఈ కార్యక్రమంలో విద్యార్థులు యొక్క పాదాలను కడిగి ఆ నీళ్లను వారి తల పైన చల్లుకున్నారు మరియు తల్లిదండ్రులు అక్షింతలతో వారి యొక్క పిల్లలను ఆశీర్వదించారు. తర్వాత తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల ప్రవర్తనలో మార్పు కనిపిస్తుందని, తద్వారా వారి యొక్క చదువులో ముందుకు వెళ్లడానికి ఇలాంటి ప్రోగ్రామ్ ఎంతగానో దోహదపడతాయని తల్లిదండ్రులు తెలిపారు, ఇట్టి ప్రోగ్రామ్ని నిర్వహించిన మేనేజ్మెంట్కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో దగ్గరగా 200. తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఇంత పెద్ద ఎత్తున విజయవంతం కావడానికి కారణమైన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు , మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో....

### - వైన్ షాపులు, బార్, కల్లు డిపో, దుకాణల మూసివేత.....

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 25 ప్రజా కలం ప్రతినిధి : ఈనెల 27న జరగనున్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎల్లారెడ్డి పట్టణంలోని సంగీత బార్, గోల్డెన్ వైన్స్, త్రిశూల్ వైన్స్ తో పాటు పలు కల్లు డిపోలు, దుకాణాలను కూడా మూసివేసినట్లు ఎక్సైజ్ ఎస్సై గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాలు 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు మూసి వేయడం జరుగుతుంద న్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది ఉన్నారు.



## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 25 ప్రజా కలం ప్రతినిధి : కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది చెట్టుకు ఉరివేసుకొని ఓ గిరిజన యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ కట్టకింది తండాలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హాజీపూర్ పంచాయతీ పరిధిలోని కట్టకింది తండాకు చెందిన కడావత్ రెడ్య (26), అతని తండ్రి కడావత్ చందర్ కు గత కొంతకాలంగా తండ్రి పోషణ విషయమై చిన్న చిన్న గొడవలు జరుగుతున్నాయి. ఈ గొడవల నేపథ్యంలో మంగళవారం ఉదయం ఆ తాండ పెద్దల సమక్షంలో పంచాయతీ మాట్లాడుతుండగా తండ్రీ కొడుకుల మధ్య మాట మాట పెరిగి గొడవ జరిగింది. దీంతో క్షణికావేశంలో రెడ్యా మనస్థాపం చెంది ఉదయం 11 గంటలకు వారి పొలంలో గల టేకు చెట్టుకు వైరుతో ఉరివేసుకొని చనిపోయాడు. అనంతరం పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించి పంచనామా నిర్వహించారు. మృతుని భార్య కడావత్ శాంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు కలరు.



# మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా పావని

## - 18వ వార్షిక మహాసభలో నూతన కార్యవర్గం ఎంపిక

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 25 ప్రజా కలం ప్రతినిధి :

ఎల్లారెడ్డి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా రేపల్లెవాడ గ్రామ సంఘం అధ్యక్షురాలు పావని ఎన్నికయ్యారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన 18వ మహిళా సమాఖ్య వార్షిక సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ వివరాలు ఇలా ఉన్నాయి. కార్యదర్శిగా జ్యోతి (మత్మల్ గ్రామ సంఘం), కోశాధికారిగా అనిత (హాజీపూర్ గ్రామ సంఘం) నుండి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీపీఎం బ్యాంకు లింకేజీ రవీందర్ రావ్, ఎన్నికల అధికారి, ఏపీఎం నిజాంసాగర్ రామ్ నారాయణ గౌడ్, ఏపీఎం ప్రసన్న రాణి, సీసీ లు పోచవ్వ, గోపాల్, శ్రీను, రవి, సంధ్య, సావిత్రి, అకౌంటెంట్ మహేష్, మండలం లోని 28 గ్రామ సంఘాల నుండి అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.



# నిజాంపేట కార్పొరేషన్ లో ప్రజల నీటి కష్టాలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

దాదాపు రెండు లక్షల పైగా జనాభా కలిగిన నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో గుక్కెడు నీళ్ల కోసం కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో ప్రజలు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. నిజాంపేట కార్పొరేషన్ లో వివిధ గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్మెంట్లు, నూతన కాలనీలు బస్తీలు పెద్ద సంఖ్యలో పెరగడంతో ప్రజలకు సరిపడా నీటిని సరఫరా చేయడానికి బదులుగా వివిధ కారణాలతో జలమండలి నీటి సరఫరాను తగ్గిస్తూ వస్తుందని సెల్ఫ్ ఫండెడ్ స్కీం కింద దాదాపు ఒక్కొక్క అపార్ట్మెంట్ 10 నుండి 15 లక్షలు పెట్టి నల్లా కనెక్షన్ తీసుకున్నప్పటికీ సరిపడ నీళ్లు అందించడం లేదు. HMWSSB వాటర్ ట్యాంకర్ల ద్వారా కమర్షియల్ షాపులకు మరియు బడా బాబులకు మాత్రం వారికి నచ్చినట్టుగా నీళ్లను అమ్ముకుంటూ పైసలు కమాయిస్తున్నారని. అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు అన్నట్టుగా ఇక్కడ ఉన్న హ్యాట్రిక్ ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్ లోని ప్రజల అవసరాలకు తగినట్టుగా నీళ్లను అందించకపోవడంతో ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతిరోజు దాదాపు 2000 ట్యాంకర్ల వరకు ప్రైవేట్ ట్యాంకర్ల నుండి నీళ్ల సప్లై జరుగుతుందని సమాచారం. ఇప్పుడు కొత్తగా ట్యాంకర్లకు అదనంగా ఫీజులు కట్టాలని అధికారులు ఆంక్షలు పెట్టడం వారు నీటి సరఫరా నిలిపివేయడంతో గత రెండు రోజులుగా ప్రైవేటు టాంకర్లపై ఆధారపడిన వివిధ అపార్ట్మెంట్లో వాసులు నీళ్లు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

వేసవి పెరిగి నీటి కొరత ఏర్పడిన ఈసందర్భంలో ప్రవేట్ వాటర్ ట్యాంకర్ల పైన ఆంక్షలు విధించడం వలన ఆ భారం సామాన్య ప్రజల పైన పడుతుంది. అధికారులు ముందు చూపుతో వ్యవహరిస్తే అక్రమ నీళ్ల దందాకు చెక్కు పెడుతూనే రాబో యే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వివిధ కాలనీలోని ప్రజలకు మరియు కార్పొరే షన్ అవసరాలకు ప్రతిరోజు 50 MGD నీళ్లను తక్షణమే మంజూరు చేసి కార్పొరేషన్ లోని అన్ని ప్రాంతాలకు రోజువారీగా మంచినీళ్లు ఇవ్వాలని CAN నెంబర్స్ బిల్లుల సమస్యను పరిష్కరించాలి. లేదంటే నిజాంపేట HMWS జీఎం ఆఫీస్ వద్ద వివిధ కాలనీ ప్రజలతో ధర్నా నిర్వహిస్తామని



నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు

# ఎన్నికల ముందు (ఎల్ ఆర్ ఎస్)... ఫ్రీగా ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పి ప్రజలను మోసం చేస్తుంది

**- కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తుంది.........**

**- బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్.........**

యాదాద్రి భువనగిరి: ఫిబ్రవరి 25 ( ప్రజా కలం ప్రతినిధి )

ఎన్నికలకు ముందు ఫ్రీ గా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మాటతప్పి, తెలంగాణ ప్రజలను మోసం చేశారని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ఆవేదన వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ పై రేవంత్ రెడ్డి అప్పుడో మాట ఇప్పుడో మాట మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేస్తామని ప్రకటించి, ఇప్పుడు ప్రజలను మోసం చేసి మార్చి 31వ తేదీలోపు కడితే 25 శాతం రాయితీ ఇస్తాననడం మాట తప్పటమే అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వాన్ని ఎల్ఆర్ఎస్ అనేక రకాలుగా విమర్శించిన నేటి మంత్రులు కేసులుకోడా వేశారని,మరి నేడు ఇచ్చిన మాట తప్పి అధికారంలోకి రాగానే ఒక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. రోజు కూలీ చేసే ప్రజలు, మధ్యతరగతి వాళ్ళు రూపాయి రూపాయి కూడబెట్టి కొన్న స్థలాలపై ప్రభుత్వాలు ఆదాయాలు సమకూర్చుకోవడం సిగ్గుచేటు అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని చెప్పుకుంటూ ఇలాంటి నిర్ణయాల వలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజల చేతిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని అన్నారు.వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

# భువనగిరి పట్టణంలో స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం

## జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించుకునే విధంగా ఫ్యామిలీ లూపు నిర్వహించారు




యాదాద్రి భువనగిరి : ఫిబ్రవరి 25 ( ప్రజా కలం ప్రతినిధి )

యాదాద్రి భువనగిరి భువనగిరి పట్టణంలో స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించుకునే విధంగ ఫ్యామిలీ లూప్ నిర్వహించడం జరిగింది నేటి సమాజంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులు విలువ తెలియకుండా తల్లిదండ్రుల పట్ల గౌరవం అభిమానాలు లేకుండా ఉన్న నేపథ్యంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి పిల్లలకు పేరెంట్స్ విలువ తెలియజేయానికి ఈ కార్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమం లో పదుల సంఖ్యలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అలాగే ఏటీఎం పల్లె వెంకట్ కోఆర్డినేటర్ రమేష్ పాల్గొని పిల్లలు అభ్యసించి మాట్లాడారు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి పిల్లల్లో చిన్న వయసు నుంచి తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని నింపి మేనేజ్మెంట్ కృషిని అభినందించారు

ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు

# పోలింగ్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.




వలిగొండ, ఫిబ్రవరి 25 ప్రజాకలం:ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశామని,ఓటు హక్కు కల్గిన 79 మంది ఉపాధ్యాయులు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించే సమయంలో ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

తుర్కపల్లి, ఫిబ్రవరి 25(ప్రజా కలం ప్రతినిధి)

ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో పత్తి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మంద రామచంద్రయ్య కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులను



పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అధికారిక లెక్కల ప్రకారం 434 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. రైతుల ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు..రైతులకు మనోధైర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు రాయితీలు, రైతుబంధు, రైతు బీమా, నాణ్యమైన కరెంటు, మిషన్ కాకతీయ, నేల ముందే రైతులకు ఎరువులు, వరి కొనుగోలు కేంద్రాలను ,గిట్టుబాటు ధరను, వారంలో రైతుల ఖాతాల్లోకి డబ్బులను వేసి రైతును రాజుగా చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దేనిని అన్నారు. రైతు ఆత్మహత్యలు అరికట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, తలారి శ్రీనివాస్, మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప, నాంసాని సత్యనారాయణ, సురేష్ నాయక్, నాయకులు గోవింద్ చారి, రవీందర్ రెడ్డి ,పాండు, చెక్కల మల్లేశం, నల్ల శ్రీకాంత్, నరసింహారెడ్డి, ఎండి యాకూబ్, తదితరులు పాల్గొన్నారు

# హన్మాపురం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న...... టిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి: ఫిబ్రవరి 25 ( ప్రజా కలం ప్రతినిధి )

టిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మంగళవారం రోజు హన్మపురం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మరియు శ్రీ భ్రమరాంబ కేతమ్మ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు



చేశారు,BRS యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు Dr. ర్యాకల శ్రీనివాస్ కల్యాణ మహోత్సవం లో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు ,ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి BRS నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.....

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి కాంగ్రెస్ మండల ఇంచార్జీ సురేష్



కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్నూరి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని విద్యా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తారని ఉపాధ్యాయులకు మూడు లక్షల ఇన్సూరెన్స్ తన సొంత డబ్బులతో చేస్తా అని హామీ ఇచ్చారని మోర్తాడ్ మండల కాంగ్రెస్ ఇంచార్జీ మారోడి సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పట్టభద్రుల ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# రాష్ట్రవ్యాప్తంగా... టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం

**-హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర నేతలు**

**-మార్చి 25 వరకు సభ్యత్వ నమోదు.**

ప్రజాకలం/ మేడ్చల్ జిల్లా (ప్రతినిధి)

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. మార్చి 25వ తేదీ వరకు నెల రోజుల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమాన్ని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య మంగళవారం ఉదయం హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభించారు. ఫెడరేషన్ అనుబంధ హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్ యూజే) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్ జర్నలిస్టులకు సభ్యత్వం అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ..., సంఘానికి సభ్యత్వం బలమని, సభ్యులకు సంఘం అండగా ఉండడం అవసరమన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, దాడుల నివారణ, హక్కుల సాధనే ఫెడరేషన్ లక్ష్యమని, జర్నలిస్టుల సమస్యలపై బలమైన పోరాటాలు చేసే ఏకైక సంఘం ఫెడరేషన్ మాత్రమే అన్నారు. ఇతర జర్నలిస్టు సంఘాల పట్ల జర్నలిస్టుల్లో నమ్మక విశ్వాసం కోల్పోయారని, అవకాశవాదంతో ప్రభుత్వ పదవులు పొంది జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. అలాంటి సంఘాలను జర్నలిస్టులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. జర్నలిస్టుల పక్షాన నిలిచిన పోరాడుతున్న ఏకైక సంఘం ఫెడరేషన్ లో సభ్యులుగా చేరాలని మామిడి సోమయ్య జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ... జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన మోసం ఏ ప్రభుత్వం చేయలేదని, పదేళ్లుగా ఎంతో మంది జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఫెడరేషన్ చేస్తున్న పోరాటాలకు జర్నలిస్టులంతా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, సంఘంలో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్, హెచ్ యూజే అధ్యక్షుడు అరుణ్ కుమార్, కార్యదర్శి జగదీశ్వర్, పి.విజయ, హెచ్ యూజే నాయకులు నర్సింహ, వర్కాల కృష్ణ, సతీష్ ముదిరాజ్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# అనాలోచిత నిర్ణయాల వల్లే జనానికి నీటి కష్టాలు:

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ ప్రతినిధి)

ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్లే జనానికి నీటి కష్టాలు వస్తున్నాయని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ట్యాంకర్ యజమానుల సమస్యలపై చర్చలు నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో తమ సమస్యలను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దృష్టికి తీసుకెళ్లిన ట్యాంకర్ల యాజమానులు తీసుకెళ్లారు. డ్రైవర్లు కొత్త ఆంక్షలతో ప్రభుత్వం వేధిస్తోందని, అందువల్లే నీటి సరఫరాను ఆపేశామని డ్రైవర్లు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. ట్యాంకర్ల యజమానులు, డ్రైవర్ల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వెంటనే అధికారులతో




మాట్లాడారు. ప్రభుత్వానికి, అధికారులకు ముందు చూపులేకపోవడం వల్లే నీటి కొరత ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి తేవడం, ట్యాంకర్లకు అదనంగా ఫీజులు కట్టాలని బెదిరించడం ఏంటని నిలదీశారు. పైగా ట్యాంకర్ల యజమానులు వేల రూపాయల డిపాజిట్లు కట్టాలని ఆంక్షలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. వేసవి పెరిగి నీటి కొరత ఏర్పడిన ఈ సమయంలో ఈ ఆంక్షలు ప్రజలకు మరిన్ని నీటి కష్టాలకు కారణం అవుతోందన్నారు. ప్రభుత్వం, అధికారులు ముందుచూపుతో వ్యవహరిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ప్రభుత్వం నీటిని సరఫరా చేయకపోగా ప్రజలకు ప్రైవేట్ ట్యాంకర్లు అందుబాటులో లేకుండా చేయడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వం చేయలేని పనిని ట్యాంకర్లు చేస్తుంటే అడ్డుకోవడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. వెంటనే ట్యాంకర్లపై ఒత్తిడి మానేసి ప్రజల నీటి కష్టాలను తొలగించాలని సూచించారు.

# పోచంపల్లి చేనేతను సందర్శించిన స్పార్స్ స్వచ్ఛంద సంస్థ చేనేత కళాకారుల నైపుణ్యం అద్భుతం

భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 25, (ప్రజా కలం ప్రతినిధి)

స్పార్క్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ప్రగతి డిగ్రీ కాలేజ్ ఆఫ్ ఉమెన్స్ చెందిన 180 మంది విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా చేనేత వస్త్రాల తయారీ కలం నైపుణ్యం తిలకించడానికి పోచంపల్లినీ సందర్శించారు .టూరిజం పార్క్ చేనేత కార్మికుల గృహాలను సందర్శించారు. ఈ సంస్థ ద్వారా హైదరాబాదులోని 5000 పాఠశాలలు విద్యార్థులు నూతనంగా నేర్చుకోవాలని ఉద్దేశంతో ప్రతినిత్యం క్షేత్ర పర్యటనలు కొనసాగిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్పార్స్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అజయ్ కుమార్ ,ప్రతినిధులు అరిఫ్ , అస్నం,అజం ,అధ్యాపకులు కృష్ణవేణి ,అనురాధ ,అమృత, చంద్రావతి గైడ్ గునిగంటి సుభాష్ పాల్గొన్నారు.






# పదోతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు ఏసీపీ శంఖర్ రాజు దిశానిర్దేశం

## పరీక్షలను ఒత్తిడితో ఎదురుకోవద్దు, విద్యార్థులకు భవిష్యత్తు పై స్పష్టత అవసరం

కంటోన్మెంట్ః ఫిబ్రవరి 25 ప్రజాకలం ప్రతినిధి

సికింద్రాబాద్ లో రెకగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణాత్మక ఉపన్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షలు అనే భయంతో పరీక్షలకు హాజరు కావడంతో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని,ఆ సమస్యను సులువుగా ఎదురుకొని బయటపడే మార్గాలను విద్యార్థులకు బోధించారు. హరిహరా కళాభవన్ వేదికగా 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణాత్మక ఉపన్యాస కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు విద్యార్థులకు కెరీర్ కోసం కావల్సిన మార్గదర్శకాలను వివరించారు.

**భవిష్యత్తు పై స్పష్టత ఉంటే విజయమేఃఏసీపీ శంకర్ రాజు**

విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రనాళికలు రూపొందించుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఏసీపీ జి.శంకర్ రాజు ప్రోత్సహించారు. భవిష్యత్ పై స్పష్టమైన సంకల్పం కలిగి ఉండాలని, క్రమశిక్షణ, కఠిన శ్రమ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల కోసం మంచి కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న రెకగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆయన ప్రశంసించారు.విద్యార్థులు పరీక్షల్లో అత్యుత్త ఫలితాలు సాధించాలని ఆశించారు.ట్రాఫిక్ అధికారిగా ఒకవైపు విధులు మరోవైపు విద్యార్థులను ప్రోత్సహించే అవకాశం లభించడం తన అదృష్టంగా భావించారు.మోటివేషన్ కలిగించే ఉపన్యాసాలు విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించి పరీక్షల్లో రాణించేలా దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ , కౌన్సిలర్ గంపా నాగేశ్వర్, హైదరాబాద్ TRSMA అధ్యక్షులు కె. మహేశ్వరరావు,డైరెక్టర్ మెరిటో జూనియర్ కాలేజీ ఎన్. అర్జున్, ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు

## ఒకవైపు విధులు నిర్వహిస్తూనే మరోవైపు సమాజ సేవ

కంటోన్మెంట్ః ఫిబ్రవరి 25 ప్రజాకలం ప్రతినిధి

పోలీసు శాఖలో విధులు నిర్వహించే వారు కాస్త సమయంలో దొరికితే కుటుంబంతో కాలక్షేపం చేయాలని ఆలోచన చేస్తారు. కానీ ట్రాఫిక్ ఆఫీసర్ మాత్రం అందుకు భిన్నంగా తన విధులను నిర్వహిస్తూనే పర్యావరణ పరిక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజం పై తన దైన ముద్ర వేస్తు తిరిగి సమాజానికి తన వంతుగా ఇస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ కాంక్రీట్ జంగల్ గా మారుతున్న నేపథ్యంలో అభివృద్ధికి పెద్దపీఠ వేస్తున్నారు. చెట్లను తొలగిస్తు, బహుల అంతస్థులను నిర్మిస్తున్నారు. నిర్మాణ క్రమంలో నరికి వేసే చెట్లను తొలగించవద్దని వాటిని తిరిగి మరో ప్రాంతానికి తరలించి నాటితే ఆ చెట్లను రక్షించిన వారవుతామని చాటి చెప్పారు. ఆయన నార్త్ జోన్ ట్రాఫిక్ 1 ఏసీపీ జి. శంకర్ రాజు. వేటా ఫౌండేషన్ సహాయంతో, మయూరి మార్గ్ నుంచి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ , బేగంపేట కు 15 నుంచి 20 సంవత్సరాల వయస్సు గల రెండు పెల్టోఫోరమ్ చెట్లను ప్రత్యారోపణ చేశారు.

చెట్ల కొమ్మలు రహదారిపై విస్తరించి ఉండటంతో ప్రయాణికులకు ప్రమాదకరంగా మారడం, ట్రాఫిక్ కు ఆటంకంగా మారిన పరిస్థితి ఏర్పడిందని ట్రాఫిక్ ఏసీపీ శంఖర్ రాజు తెలిపారు.అటువంటి చెట్లను తొలగించకుండా తిరిగి వాటిని మరో ప్రాంతంలో నాటేందుకు ఆయన చర్యలు చేపట్టారు. చెట్లు నరికివేయకుండా వాటికి కొత్త జీవనం ఇచ్చేలా శంకర్ రాజు విశేష కృషి చేస్తున్నారు..కేవలం చెట్లను తరలించడమే కాదు, నగరంలోని హరిత వారసత్వాన్ని కాపాడాల్సిన బాధ్యతు మనందరి పై ఉందని గుర్తు చేశారు.చెట్లను తరలించేందుకు గతంలో ఒక ప్రయత్నం చేశారు.ఆయన సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నప్పుడు కూడా చేపట్టినట్లు గుర్తు చేశారు. ఆఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ సమీపంలో రహదారి విస్తరణలో భాగంగా ఒక వృక్షాన్ని విజయవంతంగా స్థానాంతరపరిచారు.ఇలా చెట్లను తరలించడంలో తనకు వేటా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఉదయ కృష్ణ సహకారం చేశారని వెల్లడించారు. ఈ ఫౌండేషన్ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 2000కి పైగా చెట్లను రక్షించిందని స్పష్టం చేశారు.మరోవైపు అభివృద్ధి కోసం చెట్లను తొలగించాల్సిందేనని చాలామంది భావిస్తారు,కానీ వాటిని సరైన పద్ధతిలో వాటిని తరలించి, కొత్త ప్రదేశంలో నాటితి పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు.



# నేడే 'మహా శివరాత్రి పండుగ'

## - వేడుకలకు ముస్తాబైన శివాలయాలు

ప్రజా కలం ప్రత్యేకం..





ఎల్లారెడ్డి ఫిబ్రవరి 25 ప్రజా కలం ప్రతినిధి : హిందువుల ముఖ్యమైన పండుగలలో ఒకటైన మహా శివరాత్రిని ప్రతి సంవత్సరం అత్యంత భక్తి శ్రద్ధలతో పాటు ఎంతో నిష్టతో జరుపు కుంటారు. ఈ పండుగను "శివుని మహా రాత్రి" అని కూడా అంటారు. మహా శివరాత్రి, శివుని ఆశీస్సులు పొందడానికి ఒక పవిత్రమైన వేడుక. శివుని శక్తులు అత్యంత చురుగ్గా ఉండే రాత్రి ఇది. ఈ రోజున భక్తులు శివుడిని స్వచ్ఛమైన మనస్సుతో పూజిస్తారు. మహా శివరాత్రి పండుగ గురించి ముఖ్యమైన విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

మహా శివరాత్రి ప్రాముఖ్యత

హిందూ మతంలో మహా శివరాత్రి అతి ముఖ్యమైన పండుగలలో ఒకటి. దీనిని శివుడు, పార్వతి గౌరవార్థం జరుపుకుంటారు. పౌరాణిక కథల ప్రకారం, శివుడు, పార్వతి ఈ రోజున ఏకమయ్యారని చెబుతారు. వారి కలయిక పురుష, స్త్రీ శక్తుల మధ్య సామరస్యాన్ని సూచిస్తుంది. ఈ పండుగ స్వీయ నియంత్రణ, ఆత్మపరిశీలన, ఆధ్యాత్మిక మేల్కొలుపు వంటి వివిధ విషయాలను బోధిస్తుంది. మహా శివరాత్రి పండుగ ప్రజలను పునర్జన్మను స్వీకరించడానికి,ప్రతికూలతను విడిచిపెట్టడానికి ప్రోత్సహిస్తుంది.

మహా శివరాత్రి పూజా విధానం

ఈ రోజున భక్తులు ఉదయాన్నే నిద్రలేచి స్నానం చేసి, తమను తాము శుభ్రపరచుకుని, శుభ్రమైన బట్టలు ధరించాలి. ఇంట్లో దేవుని గదిలో శివుని విగ్రహం, శివలింగం లేదా ఫోటోను ప్రతిష్టించాలి. తేనె, పాలు, నీళ్ల, తమలపాకులు నైవేద్యం పెట్టండి.ఇంట్లో శివుడిని పూజించలేకపోతే, సమీపంలోని శివాలయాలను సందర్శించి శివుడిని పూజించాలి.ఈ రోజంతా శివ నామ, శివ స్తోత్ర, ఓం నమః శివాయ మంత్రాలు, ఇతర శివ మంత్రాలను జపించాలి. భక్తులు శివ పూజ చేసే ముందు లేదా ఆలయాన్ని సందర్శించే ముందు తల స్నానం తప్పకుండా చేయాలి. పూజ సాధారణంగా రాత్రిపూట జరుగుతుంది. ఈ రోజు ఉపవాసం పాటించేవారు మరుసటి రోజు ఉదయం స్నానం చేసిన తర్వాత ఉపవాసం ముగించుకుంటారు. భక్తులు సూర్యోదయం మధ్య చతుర్దశి తిథి ముగిసేలోపు తమ ఉపవాసాన్ని ముగించాలి. భక్తులు రాత్రికి ఒకటి లేదా నాలుగు సార్లు శివరాత్రి పూజ చేయవచ్చు. రాత్రిని నాలుగు ప్రహారాలుగా విభజించి నాలుగు సార్లు పూజ చేయవచ్చు. మహా శివరాత్రి నాడు ఉపవాసం ఎలా ఆచరించాలి? నీరు లేకుండా ఉపవాసం ఉండటం లేదా పండ్లు తినడం లేదా రోజంతా సాత్విక ఆహారం తీసుకోవడం ద్వారా ఉపవాసం చేయవచ్చు. అయితే, నిర్జల ఉపవాసానికి ఎక్కువ ప్రాముఖ్యత ఉంది.

శివాలయాలను సందర్శించి రుద్రాభిషేకం చేయండి

శివ మంత్రాలను పఠించండి. "ఓం నమః శివాయ" జపించండి.

రాత్రి జాగరణ చేసి 4 సార్లు శివ పూజ చేయండి.

మరుసటి రోజు ఉదయం ప్రార్థన చేసిన తర్వాత ఉపవాసం ముగించండి.

మహా శివరాత్రి చరిత్ర

మహా శివరాత్రి పండుగకు సంబంధించిన అనేక ఇతిహాసాలు, పురాణాలు, కథలు ఉన్నాయి. మహా శివరాత్రి పండుగ శివుడు, పార్వతి దేవి వివాహం జరిగిన పవిత్ర రాత్రిని సూచిస్తుంది. చాలా సంవత్సరాలు ధ్యానం, తపస్సు చేసిన తరువాత, మహా శివరాత్రి రోజున, శివుడు పార్వతిని తన దైవిక భార్యగా స్వీకరించాడు. మరొక కథ ప్రకారం, శివుడు తాండవ నృత్యం చేసిన రాత్రి ఇది. ఈ రాత్రి శివుడు తాండవ నృత్యాన్ని ప్రదర్శించాడని నమ్ముతారు. అందువల్ల, భక్తులు రాత్రంతా ప్రార్థనలు, పూజలు, మంత్రాలు జపిస్తూ శివుడిని పూజిస్తారు. మహా శివరాత్రికి సంబంధించిన మరొక కథ ప్రకారం, ఈ రోజున, శివుడు సముద్ర మథనం నుండి వచ్చిన హాలాహల విషాన్ని సేవించాడు. ఈ విషం మొత్తం విశ్వాన్నే నాశనం చేసే శక్తిని కలిగి ఉంది. శివుడు ఆ విషాన్ని స్వయంగా సేవించి విశ్వాన్ని రక్షించాడని 'నీలకంఠ' అని పిలుస్తారు.

# చివరి రోజు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించిన బిజెపి, కాంగ్రెస్, బిఎస్పి నాయకులు







ఎల్లారెడ్డి ఫిబ్రవరి 25 ప్రజా కలం ప్రతినిధి : కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజైన మంగళవారం బిజెపి, కాంగ్రెస్, బిజెపి, బీఎస్ పీ పార్టీల నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎల్లారెడ్డి పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో పట్టభద్ర, టీచర్ ఓటర్లను కలుస్తూ నెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు ఎల్లారెడ్డి పట్టణంతో పాటు శివ్వాపూర్, భిక్కనూర్, లక్ష్మాపూర్, జానకంపల్లి తాండలలో ప్రచారం నిర్వహించారు. తమ మొదటి ప్రాధాన్యత ఓటు ను బిజెపి గ్రాడ్యుయేట్ అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డికి టీచర్స్ అభ్యర్థి మల్క కొమురయ్య కు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింలు, ప్రధాన కార్యదర్శి నరేష్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ గారు,మాజీ అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు రాములు, మండల నాయకులు అశోక్, బీజేవైఎం నాయకులు గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ నాయకుల ముమ్మర ప్రచారం....**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని మాచాపూర్ గ్రామంలో పట్టాభద్రుల ఇళ్లకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎండి యాసిన్, మాజీ సర్పంచ్ నారా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి సుధాకర్, నరసింహారెడ్డి, లక్ష్మీకాంతం, యాదయ్య, రవి, దేవదాస్, కుర్మ రవి, బాగయ్య, విజయరావ్, సాయిలు, అమృతరావ్ పాల్గొన్నారు.

**బీఎస్పీ నాయకుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం....**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు మర్లు సాయిబాబా ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లారెడ్డి పట్టణం లో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సాయన్న ముదిరాజు లకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. గురువారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్లో మొదటి ప్రాధాన్యత ఓటు బీఎస్పీ అభ్యర్థులైన హరికృష్ణ, సాయన్నలకు వేసి వారిని గెలిపించాలని పట్టాభద్ర, టీచర్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి లింగమయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జలమండలి ఎంప్లాయిస్ సమస్యలకు పరిష్కారం మధుయాష్కి గౌడ్ చొరవఃటీజేఈయూ

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (ప్రజా కలం ప్రతినిధి)

జలమండలి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీజేఈయూ ఆధ్వర్యంలో పోరాటం చేస్తుంది. ఇన్నాళ్లు ఉద్యోగులు ఎదురుకున్న సమస్యలను సత్వరమే పరిష్కారం చూపేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టారు.డివిజన్ 6 బంజారాహిల్స్ సెక్షన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీజేఈయూ అధ్యక్షులు చెవ్వా సతీష్ కుమార్, కె.రాజ్ రెడ్డి, ఎండీ. జాంగిర్, ఈ. చంద్రశేఖర్, సైద్ అక్తర్ అలీ, రాఘవేంద్ర రాజ్ పాల్గొన్నారు. ఉద్యోగుల కోసం పని చేసే యూనియన్ కావాలి, వారి హక్కుల పరిరక్షణ కావాలి,పదోన్నతులు రావాలి,ఆరోగ్య హక్కుల సాధించుకుంటామని హామీ ఇచ్చారు. అందరు ఐక్యంగా ఉంటేనే మార్పు సాధ్యమని సూచించారు.బీఆర్టీయూ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ధ్వజమెత్తారు.పదోన్నతులు కల్పించలేదని, హెల్త్ కార్డు ఇవ్వలేదని మండిపడ్డారు.ఆయన చేసింది చిన్న తప్పిదం కాదని, వందలాది మంది ఉద్యోగుల హక్కులను అడ్డుకోవడమే అని మండిపడ్డారు. ఆయన వైఫల్యంతో ఉద్యోగుల కష్టాలను ఎవరు తీర్చాలని ప్రశ్నించారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో మధుయాష్కీ కీలక పాత్ర

అగ్రేడేషన్ ఫైల్ (P&A, F&A) వంటి ముఖ్యమైన సమస్యలను సెక్రటేరియట్ పంపించిన ఘనత మధు యాష్ కి గౌడ్ చెందుతుందని తెలిపారు. ఉద్యోగులకు వారి కోసం పని చేసే యూనియన్ కావాలి, వారి హక్కుల పరిరక్షణ కావాలి,పదోన్నతులు



రావాలి,ఆరోగ్య హక్కుల సాధించుకుంటామని హామీ ఇచ్చారు. అందరు ఐక్యంగా ఉంటేనే మార్పు సాధ్యమని సూచించారు.ఈ కార్యక్రమంలో అల్లి.శ్రవాన్ కుమార్, బి.దేవేందర్, సైద్ హాశం, ఎం.రాజా, అజయ్ నాథ్, సి.రాజు, కె.ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గౌస్ పాషా, నరసింహారెడ్డి, లక్ష్మణ్ యాదవ్, మొగులయ్య, బి.మహేష్, కృష్ణ, శ్యామ్,సీహెచ్ ప్రవీణ్ కుమార్, రిజవాన్, లకన్ సింగ్,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com